ప్రజాశక్తి

బుధవారం 23 జులై 2025 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

అమరావతి జిల్లా ఏర్పాటుకు కసరత్తు?

- కొత్త జిల్లా పరిధిలోకి రాజధాని ప్రాంతం
- జిల్లాల నైసర్గిక స్వరూపాల్లో మార్పులకు కమిటీ
- ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

రాజధాని అమరావతి ప్రాంతాన్ని కొత్త జిల్లాగా ఎంపిక చేసేందుకు ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. ఈమేరకు జిల్లాలు, మండలాలు, గ్రామాల పునర్విభజనపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. ఇందుకు ప్రాథమికంగా సమాచారం సేకరించి అధ్యయనం చేసేందుకు ఏడుగురు మంత్రులు, ఉన్నతాధికారులతో కమిటీని నియమించింది. ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. అమరావతి జిల్లాగా ప్రకటించాలని ప్రభుత్వం యోచిస్తోంది. రాజధాని అమరావతిగా ఉన్నా అన్ని కార్యకలాపాలు ఇప్పటికి విజయవాడ, గుంటూరు నుంచి పాలనాపరమైన కార్యకలాపాలు కొనసాగుతున్నాయి. రాజధాని ప్రాంతం అంతా గుంటూరు జిల్లా పరిధిలో ఉంది. సచివాలయం వెలగపూడిలో ఉన్నా క్షేత్రస్థాయిలో పాలనపరమైన నిర్ణయాలు అన్ని గుంటూరు నుంచే నిర్వహించాల్సి వస్తోంది. రాజధానిలో విఐపిల పర్యటనలు గుంటూరు జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలోనే జరుగుతున్నాయి. రాజధానిలో శాంతిభద్రతలన్ని గుంటూరు ఎస్‌పి పర్యవేక్షణలోనే కొనసాగుతున్నాయి. రాజధానికి ప్రత్యేక జిల్లా కేంద్రం లేకపోవడం వల్ల అమరావతికి పాలనా పరమైన ప్రాముఖ్యత ఇంకా రాలేదు. దీంతో రాజధాని ప్రాంతం మొత్తాన్ని ఒక జిల్లాగా మార్చాలన్న యోచనలో ప్రభుత్వం ఉంది.

పెదకూరపాడు, తాడికొండ, మంగళగిరి నియోజకవర్గాలతో పాటు ఎన్‌టిఆర్ జిల్లాల పరిధిలోని నందిగామ, జగ్గయ్యపేట, మైలవరం నియోజకవర్గాలను కలిపి అమరావతి జిల్లాగా మార్చాలనే యోచనలో ప్రభుత్వం ఉన్నట్టు తెలిసింది. ఇందులో భాగంగా జిల్లాల, మండలాల, గ్రామాల నైసర్గిక స్వరూపం మార్పులపై కమిటీ వేసిందనే అధికార వర్గాల్లో చర్చ జరుగుతోంది. రాష్ట్ర విభజన తరువాత తొలిసారిగా వైసిపి ప్రభుత్వం 2022 ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి కొత్త జిల్లాలను ఏర్పాటు చేసింది. పార్లమెంటు నియోజకవర్గం పరిధిని ప్రామాణికంగా తీసుకుని వైసిపి ప్రభుత్వం కొత్త జిల్లాలను ఏర్పాటు చేయగా అప్పట్లో టిడిపి నాయకులు కొన్ని అభ్యంతరాలు వ్యక్తం చేశారు. ఈ అభ్యంతరాలను గత ప్రభుత్వం పట్టించుకోలేదు. ఉమ్మడి జిల్లాలో ఉన్న 17 నియోజకవర్గాల్లో నరసరావుపేట లోక్‌సభ పరిధి నియోజకవర్గం పరిధిలో ఉన్న ఏడు నియోజకవర్గాలను కలిపి పల్నాడు జిల్లాగా ఏర్పాటు చేశారు. గుంటూరు లోక్‌సభ పరిధిలో ఉన్న ఏడు నియోజకవర్గాలను కలిపి గుంటూరు జిల్లాగా కొనసాగించారు. బాపట్ల ▶ 2లో

వంగిపురం పంట పొలాల్లో వర్షపు నీరు లో మునిగి తేలుతున్న పొగాకు

అమ్మాల్సిన పొగాకును కమ్మేసిన వాన

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

నాలుగు రోజుల నుండి కురిసిన వర్షాలకు మండల పరిధిలోని పలు గ్రామాల పొలాలు నీటమునిగాయి. వంగిపురం, పాతమల్లయ పాలెం, కొత్తమల్లయపాలెం, మేడవారిపాలెం, తిమ్మాపురం వట్టిచెరుకూరు మండలం పల్లపాడు, సౌపాడు, అనంతరవపాడు, వట్టిచెరుకూరు, కుర్నూతల తదితర గ్రామాల్లో పైర్లు దెబ్బతిన్నాయి. వంగిపురంలో పొగాకును కొందరు రైతులు మండెలుగా వేయడా అవన్నీ తడిచి పాడయ్యాయి. వెద పద్ధతిలో సాగు చేసిన 1200 ఎకరాల్లో వరికీ నష్టమని మండల వ్యవసాయ అధికారి సుగుణ బేగం తెలిపారు. వట్టిచెరుకూరు మండలంలో వరి 3 వేల ఎకరాలు, కుర్నూతలలోని 100 ఎకరాల్లో పత్తిపైర్లు దెబ్బతిన్నట్లు వట్టిచెరుకూరుర మండల వ్యవసాయ అధికారి సునీత తెలిపారు.

ఇదిలా ఉండగా కొద్ది రోజుల్లో మెసేజ్ వస్తుంది.. అమ్ముకోవడానికి తీసుకురా అని అధికారులు చెప్పారని, తాను నాలుగు రోజుల కిందట ఆస్పత్రికి వెళ్లానని, ఈలోపే వానవచ్చి పొగాకంతా తడిసిందని వంగిపురానికి చెందిన కైతేపల్లి సురేష్ వంగిపురం వాపోయాడు. సాగుకు తనకు రూ.2 లక్షలకుపైగా ఖర్చయిందని, ఎకరాకు కౌలు రూ.25 వేలు చెల్లించానని, ఇప్పుడు రూపాయి కూడా రాదని వాపోయాడు.

అంథ బాలిక హత్య కేసులో జీవిత ఖైదు

ప్రజాశక్తి - గుంటూరు లీగల్

అంథబాలికను హత్య చేసిన కేసులో దోషికి జీవిత ఖైదు విధిస్తూ ఫోక్సో న్యాయస్థానం జడ్జి షమ్మి పర్విన్ సుల్తాన్ బేగం మంగళవారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం.. తాడేపల్లి పట్టణంలోని ఎన్‌టిఆర్ కట్ట వద్ద 2023 ఫిబ్రవరి 12వ తేదీన ఒంటరిగా ఉన్న 17 ఏళ్ల అంథబాలికపై నాగపోగు దయానందరాజు అలియాస్ కుక్కల రాజు తన కోర్కె తీర్చలేదన్న కక్షతో కత్తితో విచక్షణారహితంగా నరికివేశాడు. తీవ్రంగా గాయపడిన బాలికను విజయవాడ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా 13వ తేదీన మృతి చెందింది.

వ్యసనాలకు బానిసైన కుక్కల రాజు భార్య, తల్లిదండ్రులకు దూరంగా ఉంటూ గత కొంతకాలంగా ఈ ప్రాంతంలో నివశిస్తూ ఈ బాలికపై కన్నేశాడు. బాలిక తల్లి పనులకు వెళ్లిన సమయంలో బాలిక తన చిన్నమ్మ ఇంటి వద్ద కూర్చొని ఉండగా తన కోర్కె తీర్చమని కోరగా బాలిక తన చిన్నమ్మ ఇంట్లోకి వెళ్లి తలుపులు వేసుకుంది. కొద్దిసేపటికి బాలిక తల్లి రాగా విషయం తెలుసుకుంది. ఈ విషయంపై బాలిక తల్లి కుక్కల రాజును నిలదీసింది. తరువాత బాలికను తన ఇంట్లో ఉంచి కిరణా దుకాణం వద్దకు వెళ్లే బయటకు వెళ్లే సరికి ఒంటరిగా ఉన్న బాలికపై ఆగ్రహంతో కత్తితో శరీరం మొత్తం నరికి తీవ్రంగా గాయపర్చాడు. ఆమెను 108 వాహనంలో విజయవాడ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఫిబ్రవరి 13న మృతి చెందింది. తరువాత నిందితుడి కుక్కలరాజు తాడేపల్లి పోలీసులు అరెస్టుచేసి నిందితుడ్ని కోర్టులో హాజరుపర్చారు. అప్పటి దిశ మహిళా పోలీస్‌స్టేషన్ సౌత్ డీఎస్పీ జెస్పీ ప్రశాంతి ఛార్జిషీటు దాఖలు చేశారు. నిందితుడు గత రెండున్నర ఏళుగా జైలులో ఉన్నాడు. విచారణలో ప్రాసిక్యూషన్ నేరం రుజువు చేయడంతో జీవిత ఖైదు, రెండు వేల జరిమానా విధిస్తూ న్యాయమూరి తీర్పు నిచ్చారు. ఈ కేసులో మైనర్ బాలిక హత్యకు సంబంధించి ఫోక్సో చట్టం కింద 5 ఏళ్ల జైలు శిక్షతో పాటు జీవిత ఖైదు ఏకకాలంలో అమలు చేయాలని న్యాయమూర్తి చెప్పారు. ఈ కేసులో ప్రత్యక్ష సాక్షిగా గడ్డం మాధురి కీలక సాక్ష్యం చెప్పారు. అంథబాలికను నరికిన సమయంలో రక్తం చింది నిందితుడు కుక్కల రాజు చొక్కాపై పడటంతో పోలీసులు బాలిక రక్తం, నిందితుడు చొక్కాపై పడిన రక్తం నమూనాలను డిఎన్ఏ పరీక్షలకు పంపగా ఒక్కటేనని వచ్చిన నివేదిక ఈ కేసులో కీలక సాక్ష్యంగా నిలిచింది. ప్రాసిక్యూషన్ తరుఫున జిల్లా డిప్యూటీ డైరక్టర్ ఎమ్‌డి బర్కత్ ఆలీఖాన్ వాదనలు వినిపించారు. ఇదిలా ఉండగా మృతురాలి తల్లికి రూ.2 లక్షల పరిహారాన్ని రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాలని న్యాయమూర్తి తన తీర్పులో పేర్కొన్నారు.

కల్వర్టు కూలి కార్మికుడు మృతి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరులో వర్షాలు కొనసాగుతున్నా మంగళవారం స్థానిక దేవాపురంలో కల్వర్టు నిర్మాణ పనులు కొనసాగించారు. కల్వర్టు నిర్మాణానికి శ్లాబ్ వేయగా వెంటనే కూలిపోయింది. దాని కింద పడి అప్పారావు అనే సెంట్రింగ్ కార్మికుడు మృతి చెందాడు. ఈ వ్యవహారంలో కాంట్రాక్టరు నిర్లక్ష్యం ఉన్నా అధికారులు, ప్రజా ప్రతినిధులు రాజీ చేసి కార్మికుడు అప్పారావు (52) కుటుంబానికి స్వల్ప ఆర్థిక సాయం అందించి కప్పిపుచ్చే ప్రయత్నం చేశారు. కార్మిక శాఖ నిబంధనల ప్రకారం సంబంధిత కాంట్రాక్టరు రూ.12 లక్షలు చెల్లించాల్సి ఉందని కార్మిక శాఖ అధికారులు తెలిపారు. అయితే ఈ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వకుండా మ్యానేజ్ చేశారన్న ఆరోపణలు ఉన్నాయి. మృతుని కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే గళ్లా మాధవి, కమిషనర్ పులి శ్రీనివాసులు పరామర్శించారు.

మున్సిపల్ సమ్మె తాత్కాలిక వాయిదా

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

మాట్లాడుతున్న సిలార్ మసూద్

మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికుల సమ్మెతో దిగొచ్చిన రాష్ట్ర ప్రభుత్వం వేతనాలు పాక్షికంగా పెంచడం పాక్షిక విజయమని పూర్తి స్థాయి విజయం, హామీల అమలు కోసం రానున్న రోజుల్లో మరిన్ని పోరాటాలకు కార్మికులు సిద్ధంగా ఉండాలని ఏపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) పల్నాడు జిల్లా గౌరవాధ్యక్షులు షేక్ సిలార్ మసూద్ పిలుపునిచ్చారు. 10 రోజులుగా సాగుతున్న ▶ 2లో

స్మార్ట్ మీటర్లతో వస్తే ప్రతిఘటనే

సిపిఎం, సిపిఐ, ప్రజాసంఘాల సదస్సులో నాయకుల ఉద్ఘాటన

ప్రజాశక్తి - మంగళగిరి

మాట్లాడుతున్న పాశం రామారావు

విద్యుత్ స్మార్ట్ మీటర్లను బిగించటానికి వస్తే ప్రతిఘటించాల్సిందేనని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాశం రామారావు అన్నారు. విద్యుత్ స్మార్ట్ మీటర్లను వ్యతిరేకిస్తూ స్థానిక సిపిఎం కార్యాలయంలో సిపిఎం, సిపిఐ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం సదస్సు జరిగింది. సదస్సుకు సిపిఎం మంగళగిరి పట్టణ కార్యదర్శి వివి జవహర్లాల్, సిపిఐ పట్టణ కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్ అధ్యక్షత వహించారు. రామారావు మాట్లాడుతూ స్మార్ట్ మీటర్లు విద్యుత్ వినియోగదారులకు పెద్ద ప్రమాదమన్నారు. ఇప్పటికే వాడుకున్న విద్యుత్ బిల్లు కంటే, వివిధ రకాల పేరుతో అదనపు చార్జీలను ఎక్కువగా వసూలు చేస్తున్నారని విమర్శించారు. వైసిపి ప్రభుత్వం హయాంలో 2016 నుండి 2019 వరకు వాడిన విద్యుత్ బిల్లులపై అదనపు చార్జీలను వస్తువులు చేశారని చెప్పారు. 2023లో నారా లోకేష్ నిర్వహించిన యువగళం పాదయాత్ర సందర్భంగా స్మార్ట్ మీటర్లు బిగించడానికి వస్తే పగలగొడతానని చెప్పారని గుర్తు చేశారు. స్మార్ట్ మీటర్లు మొత్తం ఆదాని కంపెనీకి అప్పగించడం వలన వైసిపి, టిడిపి కూటమి ప్రభుత్వాలు ఏమి చేయంలేకపోతున్నాయని విమర్శించారు. కూటమి ప్రభుత్వం ఏడాదిలో రూ.15800 కోట్ల విద్యుత్ ఛార్జీలు పెంచిందన్నారు. రానున్న కాలంలో సెల్ ఫోన్లు లాగా ముందుగానే విద్యుత్ రీచార్జ్ చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. ఈ విధానాలపై దశల వారి ఆందోళన వామపక్షాలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా జరుగుతుందని వివరించారు. వచ్చేనెల 7న జరిగే విద్యుత్ కార్యాలయం వద్ద ధర్నాకు ప్రజలు తరలిరావాలని, స్మార్ట్ మీటర్లు ▶ 2లో

శాటిలైట్ చిత్రాల ద్వారా ఇసుక అక్రమ తవ్వకాలపై చర్యలు : పల్నాడు జెసి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఇసుక రీచుల్లో 2021-2024 మధ్యకాలంలో ఇసుకను అక్రమంగా తవ్వినవారిపై చర్యలు తీసుకోవాలని అధికారులను పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ గనోరే ఆదేశించారు. నరసరావుపేటలోని కలెక్టరేట్‌లో మంగళవారం సమీక్షించిన ఆయన మాట్లాడుతూ శాటిలైట్ చిత్రాల ఆధారంగా 126 హెక్టార్లలో ఇసుక అక్రమ తవ్వకాల విషయంలో సంబంధిత సంస్థలను బాధ్యులుగా నిర్ధారించాలన్నారు. మాచర్ల నియోజకవర్గంలో నూతన ఇసుక స్టాక్ పాయింటును వారం రోజుల్లోగా ఏర్పాటు చేయాలని, అక్టోబరు 15 వరకూ ఇసుక తవ్వకాలపై నిషేధం ఉంటుందని, అప్పటి వరకూ తవ్వకాలను నిరోధించేందుకు జిల్లా స్థాయి, మండల స్థాయి టాస్క్ ఫోర్సులు పని చేస్తాయని చెప్పారు. సమీక్షలో అదనపు ఎస్.పి జెవి సంతోష్, జిల్లా మైన్స్ - జియాలజీ అధికారి నాగిని, ఆర్డీఓలు రమణా కాంత్‌రెడ్డి, మురళీకృష్ణ, భూగర్భ జల శాఖ ఏడీ రామ బాలాజీరెడ్డి, పిడుగురాళ్ల మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ రాంబాబు పాల్గొన్నారు.

అచ్యుతానందన్‌కు నివాళి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : కేరళ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వి.ఎస్ అచ్యుతానందన్ ప్రజాపోరాటాలు చిరస్మరణీయమని సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.రాధాకృష్ణ అన్నారు. నరసరావుపేట పట్టణం కోటప్పకొండ రోడ్డులోని సిపిఎం కార్యాలయంలో అచ్యుతానందన్ సంతాప సభ మంగళవారం నిర్వహించగా చిత్ర పటానికి రాధాకృష్ణ పూలమాలేసి నివాళులర్పించి మాట్లాడారు. 1964 లో సిపిఎం వ్యవస్థాపకులలో అచ్యుతానందన్ ముఖ్య నేత అన్నారు. ఉపాధి హామీ చట్టం, అటవీ హక్కుల చట్టం, సమాచార హక్కు చట్టం తీసుకురావడంలో కీలక పాత్ర పోషించారని చెప్పారు. నాయకులు ఏపూరి గోపాలరావు, ఎస్.ఆంజనేయులు నాయక్, డి.శివకుమారి, మస్తాన్‌వలి, సయ్యద్ రబ్బాని, లక్ష్మారెడ్డి మాట్లాడుతూ 2006 నుంచి 11 వరకు కేరళ ముఖ్యమంత్రిగా పనిచేసి పేదలకు పంపిణీ చేశారని గుర్తుచేశారు. స్వాతంత్య్ర ఉద్యమ కాలంలో జైలు నిర్బంధాన్ని అనుభవించారన్నారు.

ప్రజాశక్తి - అమరావతి : కేరళ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వి.ఎస్.అచ్యుతానందన్ సంతాప సభ మండల కేంద్రమైన అమరావతిలో మంగళవారం నిర్వహించారు. సిపిఎం అమరావతి కార్యదర్శి, బి.సూరిబాబు మాట్లాడారు. కేరళ రాష్ట్ర అభివృద్ధికి, సిపిఎం అభ్యున్నతికి ప్రజాప్రతినిధిగా, నాయకునిగా అచ్యుతానందన్ అనేక సేవలు అందించారని చెప్పారు. ఆయన పోరాట పటిమను కొనియాడారు. నాయకులు సయ్యద్ మొహిద్దీన్‌వలి, ఎన్.వెంకటేశ్వర్‌రాజు, ఎం.సుబ్రమణ్యం, ఎస్.కె.రఫీ, కె.పాములు, నాగబాబు, అనిరాజ పాల్గొన్నారు.

నిడమర్రు టిడ్కో ఇళ్లల్లోకి వర్షపు నీరు

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్ : నిడమర్రులోని టిడ్కో ఇళ్లలోకి వర్షపునీరు వచ్చి చేరుతోంది. డ్రెయినేజీ సక్రమంగా లేక వర్షపునీరంతా నిలవడంతోపాటు అదంతా మ్యాన్‌హోల్ నుండి ఇళ్లల్లో వస్తున్నాయి. కొన్నిళ్ల శ్లాబులు లీకవుతున్నాయి. ఇళ్ల చుట్టూ పిచ్చి మొక్కలు పెరిగిపోయి పాములు వస్తున్నాయని, ఒకరు పాముకాటుకూ గురయ్యారని సిఐటియు రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం.భాగ్యరాజు తెలిపారు. మౌలిక వసతులు కల్పించాలని, సుజల స్రవంతి తాగునీటి ప్లాంట్‌ను ప్రారంభించాలని కోరారు.

పాత విధానంలో పోషకాహారం పంపిణీ కోసం వినతి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

అంగన్వాడీ కేంద్రాల ద్వారా లబ్ధిదారులకు పంపిణీ చేసే పోషకాహారాన్ని పాత విధానంలో పంపిణీ చేయాలని ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి గుంటూరు మల్లేశ్వరి డిమాండ్ చేశారు. నరసరావుపేట పట్టణంలోని పీడీ కార్యాలయం వద్ద బాలింతలు, గర్భిణులతో కలిసి మంగళవారం నిరసన తెలిపారు. పీడీ ఉమారాణికి వినతిపత్రం ఇచ్చిన సందర్భంగా మల్లీశ్వరి మాట్లాడుతూ ఎఫ్ఆర్ఎస్ విధానాన్ని నిరసిస్తున్నామన్నారు. చిన్న పిల్లలతో గంటల తరబడి కేంద్రాల్లో కూర్చోవడం బాలింతలకు కష్టమని, ఫేస్ యాప్ కారణంగా పదే పదే కేంద్రాలకు రావాల్సి వస్తోందని అన్నారు. గతంలో లబ్ధిదారుల కుటుంబ సభ్యులు సంతకాలు పెట్టి పోషకాహారం తీసుకొచ్చేవారని గుర్తు చేశారు. సాంకేతిక సర్వర్ లోపాలతో ఎఫ్ఆర్ఎస్ మ్యాచ్ అవడం లేదని, పలుమార్లు అంగన్వాడీ కేంద్రాలకు పిలవడం సరికాదని అన్నారు. కార్యక్రమంలో మాధవి, రమణ, పద్మ, సాయి, తులసి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సత్తెనపల్లి

స్థానిక ప్రాజెక్ట్ ఏసిడిపివో సంతోషకుమారికి అంగన్వాడీలు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా యూనియన్ ప్రాజెక్ట్ కార్యదర్శి అహల్య మాట్లాడారు. సర్వర్ సమస్యల వల్ల తాము మానసిక ఒత్తిడికి గురవుతున్నామని, ప్రీ స్కూల్ నిర్వహణ కుంటుపడు తోందని చెప్పారు. అన్ని యాప్‌లు కలిపి ఒకే యాప్‌గా మార్చాలన్నారు. కార్యక్రమంలో నాయకులు జ్యోతి, అంజని, పి.మహేష్, శశికళ, సామ్రాజ్యం, విజయలక్ష్మీ, రోజారాణి, శ్రీదేవి, వై.విజయలక్ష్మి, నాగమణి పాల్గొన్నారు.

స్మార్ట్ మీటర్లతో వస్తే ప్రతిఘటనే

(మొదటి పేజీ తరువాయి)

వద్దంటూ దరఖాస్తులతో రవాలని పిలుపునిచ్చారు. సిపిఎం జిల్లా నాయకులు ఎస్ఎస్ చెంగయ్య మాట్లాడుతూ 2000 సంవత్సరంలో జరిగిన విద్యుత్ పోరాటం వలన విద్యుత్ ఛార్జీలు పెంచడానికి ఏ ప్రభుత్వం కూడా సాహసం చేయలేదని అన్నారు. 2014 తర్వాత కేంద్రంలోని మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత దేశ వ్యాప్తంగా విద్యుత్ ఉత్పత్తిని ప్రైవేటు వ్యక్తులకు అప్పగించే విధానాన్ని ప్రవేశపెట్టిందని, దీనివలన విద్యుత్ వినియోగదారులపై భారం పడుతోందని వివరించారు. సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరపతయ్య మాట్లాడుతూ విద్యుత్ స్మార్ట్ మీటర్ల విషయంలో వైసిపి, కూటమి ప్రభుత్వాలు ఒకటేనన్నారు. విద్యుత్ విధానంపై జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాలను కూటమి ప్రభుత్వం రద్దు చేయడం లేదని విమర్శించారు. సదస్సులో సిపిఎం సీనియర్ నాయకులు జెవి రాఘవులు, సిపిఐ నాయకులు పి.నాగేశ్వరరావు, ఎన్.బ్రహ్మేశ్వరరావు, సిపిఎం నాయకులు వై.కమలాకర్ పాల్గొన్నారు. సదస్సులో తొలుత కేరళ మాజీ ముఖ్యమంత్రి విఎస్ అచ్యుతానందన్ మృతికి సంతాపం తెలిపారు. స్మార్ట్ మీటర్లు బిగిస్తే జరిగే నష్టాన్ని వివరిస్తూ ప్రజానాట్య మండలి కళాకారులు గేయాలు ఆలపించారు.

స్మార్ట్ మీటర్లకువ్యతిరేకంగా ప్రచారం

ప్రజాశక్తి - పెదకాకాని

స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా పెదకాకానిలో సిఐటియు నాయకులు ఇంటింటికీ వెళ్లి కరపత్రాలతో ప్రచారం చేశారు. సిఐటియు జిల్లా కార్యదర్శి నన్నపనేని శివాజీ, నాయకులు బి.బాబురావు, బి.సాంబయ్య ఆర్.వెంకటేశ్వర్లు, ఎ.నాగేశ్వరరావు, పి.నాగమణి, వై.మల్లేశ్వరి, ఆర్.వెంకటరమణ పాల్గొన్నారు.

అమరావతి జిల్లా ఏర్పాటుకు కసరత్తు?

(మొదటి పేజీ తరువాయి)

లోక్‌సభ పరిధిలో ఉన్న వేమూరు, రేపల్లె, బాపట్ల నియోజకవర్గాలను బాపట్ల జిల్లాలో కలిపారు. అయితే బాపట్ల పార్లమెంటు పరిధిలో ఉన్న సంతనూతలపాడు నియోజకవర్గం ఒంగోలుకు దగ్గరగా ఉండటం, బాపట్ల జిల్లా కేంద్రానికి బాగా దూరంగా ఉండటంతో అప్పట్లో ఉమ్మడి ప్రకాశం జిల్లా వైసిపి నాయకుల విజ్ఞప్తి మేరకు అప్పటి ప్రభుత్వం ఈ నియోజకవర్గాన్ని ప్రకాశం జిల్లాలో కొనసాగించింది. కోస్తా ప్రాంతంలో కొత్తగా ఏర్పాటు అయిన కొత్త జిల్లాల్లో ఏడు అసెంబ్లీనియోజకవర్గాలు ఉండగా బాపట్ల జిల్లాలో మాత్రం ఆరు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండటం గమనార్హం. అద్దంకి నియోజకవర్గాన్ని బాపట్ల జిల్లాలో వద్దని ప్రకాశం జిల్లాలో కొనసాగించాలని వినతులు వచ్చినా గత ప్రభుత్వం పట్టించుకోలేదు. తెనాలికి, గుంటూరుకు దగ్గరగా ఉన్న వేమూరు మండలం బాపట్లలో కలపడాన్ని ఆ ప్రాంత వాసులు వ్యతిరేకించారు. కానీ గత ప్రభుత్వం ఇందుకు ఎటువంటి మినహాయింపులు ఇవ్వలేదు. మరోవైపు పల్నాడు జిల్లా కేంద్రంగా పిడుగురాళ్ల వుండాలని ఉద్యమాలు జరిగాయి. పల్నాడు ముఖద్వారం పిడుగురాళ్ల అని అప్పట్లో అన్ని పార్టీల వారు ఉద్యమించినా లోక్‌సభ నియోజకవర్గం కేంద్రంగా ఉన్న నరసరావుపేటనే జిల్లా కేంద్రంగా కొనసాగించారు. టిడిపి అధికారంలోకి వస్తే పిడుగురాళ్ల లేదా గురజాలను జిల్లా కేంద్రంగా మారుస్తామని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అప్పట్లోనే ప్రకటించారు. తాజా ఉత్తర్వులతో పల్నాడు జిల్లా కేంద్రం మార్పుపై చర్చ ప్రారంభమైంది.

నటరాజనందులకు ఉషోదయ కళాపరిషత్ సన్మానం

ప్రజాశక్తి-సత్తెనపల్లి

సత్తెనపల్లి ప్రాంత పౌరాణిక కళాకారులు, వివిధ రంగాలలో ప్రతిభ కనబరిచిన నటరాజ నందులకు ఉషోదయ కళాపరిషత్ ఆధ్వర్యంలో సత్తెనపల్లిలో సోమవారం రాత్రి ఘన సన్మానం జరిగింది. కార్యక్రమానికి పరిషత్ అధ్యక్షులు, ప్రముఖ న్యాయవాది పిన్నమనేని పాములయ్య అధ్యక్షత వహించి మాట్లాడారు. సత్తెనపల్లి ప్రాంతం మొక్కపాడు మాజీ సర్పంచి కలేకూర బ్రహ్మం ఆయన కోలాట విద్వాంసులుగా ఉభయ తెలుగు రాష్ట్రాలలో ఆయన ఆధ్వర్యంలో అనేక కోలాట సమాజాలను ఏర్పాటు చేశారని చెప్పారు. అనేక సాంఘిక నాటకాలకు దర్శకత్వం వహించారని తెలిపారు. మరొక కళాకారుడు గోరంట్ల నివాసి నంబూరు ఏడుకొండలు ఆయన సత్యహరిచంద్రలో హరిచంద్ర పాత్ర, చింతామణిలో భవాని శంకర్ పాత్ర, తిరుపతమ్మ కథలో గోపయ్య పాత్రలలో నటించి మెప్పించారని అన్నారు. మరొక కళాకారుడు అబ్బూరు గ్రామ నివాసి కట్ల వెంకటేశ్వర్లు ఆయన బ్రహ్మంగారి నాటకంలో సిద్ధయ్య, ఆదాంబి, కక్కయ్య పాత్రలలో నటించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారని అన్నారు. ఈ ముగ్గురి కళాకారులను సన్మానించడం చాలా ఆనందంగా ఉన్నదని అన్నారు. కార్యక్రమానికి ధనలక్ష్మి మెస్ ప్రొప్రైటర్ ప్రసాద్ కార్యనిర్వాహకులుగా వ్యవహరించారు. కళాకారుడు శ్రీనివాసరావు, నంది అవార్డు గ్రహీత బత్తినేని లక్ష్మయ్య, ప్రముఖ సాహితీవేత్త సరికొండ రమాదేవి, పి.ఆంజనేయులు, రంగారెడ్డి, కాటుమాల నాగేశ్వరరావు, చంద్ర పాల్గొన్నారు.

డ్రగ్స్ దుష్ప్రభావాలపై రెడ్డి కాలేజీలో అవగాహన

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

మాదకద్రవ్యాలను రూపుమాపేందుకు ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని టూటౌన్ సిఐ పి.హైమారావు అన్నారు. నరసరావుపేట పట్టణంలోని శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి కళాశాలలో 'డ్రగ్స్ వద్దు బ్రో' కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. సిఐ మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం వల్ల సామాజిక, మానసిక, శారీరక, అనారోగ్యాలు తలెత్తుతాయని చెప్పారు. ఇవి దేశ భవిష్యత్తును కుంగదీస్తాయన్నారు. వీటి బారిన పడకుండా సరైన లక్ష్యంపై విద్యార్థులు, యువత దృష్టి పెట్టాలని, ఉన్నతస్థాయికి ఎదగాలని సూచించారు. విద్యార్థుల కదలికలపై కుటుంబ సభ్యుల నిఘా ఉంచాలన్నారు. సెల్‌ఫోన్‌లను అవసరానికే వాడుకోవాలని, సూచించారు. కార్యక్రమంలో ఎస్ఐలు హరిబాబు, లేఖ ప్రియాంక, కళాశాల ప్రిన్సిపాల్ శివ పాల్గొన్నారు.

కదలని మురుగుతో ప్రజల ఇక్కట్లు

ప్రజాశక్తి-పిడుగురాళ్ల : ఇటీవల వర్షాలకు పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఎక్కడికక్కడ మురుగు నిలిచిపోయింది. ప్రధాన రహదారుల్లోని సైడు డ్రెయినేజీల్లోనూ మురుగునీరు కదలక పోవడంతో దుర్వాసన రావడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. తహశీల్దార్ కార్యాలయం వద్ద డ్రెయినేజీ నిలిచి దుర్గంధం వస్తుండడంతో కార్యాలయానికి వచ్చివెళ్లేవారు అసౌకర్యానికి గురవుతున్నారు. దీనికితోడు మున్సిపల్ కార్మికుల సమ్మె నేపథ్యంలో పలుచోట్ల చెత్త కుప్పలు పేరుకుపోయి దోమలు వ్యాపిస్తున్నాయి. అధికారులు సత్వరం ప్రత్యేక పారిశుధ్య చర్యలు చేపట్టాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

ఎంఎం రెడ్డి ఫార్మసీలో దివిస్ లేబొరేటరీస్ వాక్ఇన్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ప్రముఖ ఫార్మాస్యూటికల్ సంస్థ దివిస్ లేబొరేటరీస్ ఆధ్వర్యంలో ఎం.ఎం.రెడ్డి మెమోరియల్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో మంగళవారం ప్లేస్మెంట్ వాక్ఇన్ నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ పి.భార్గవ భూషణరావు తెలిపారు. పల్నాడు జిల్లా వ్యాప్తంగా వివిధ విభాగాల్లో పెద్ద సంఖ్యలో విద్యార్థులు హాజరైనట్లు చెప్పారు. దివిస్ లేబొరేటరీస్ ప్రతినిధి రామకృష్ణ 150 మందికి ఇంటర్వ్యూలు నిర్వహించగా 40 మంది అర్హత సాధించినట్లు చెప్పారు. ఎంపికైన వారిని కాలేజ్ సెక్రటరీ ఆట్లూరి శాంతి శ్రీనివాస్‌రెడ్డి అభినందించారు.

రైలు ఢీకొని ఒకరు మృతి

ప్రజాశక్తి-తెనాలిరూరల్

రైలు ఢీకొని వ్యక్తి మృతిచెందిన ఘటన తెనాలిలో చోటుచేసుకుంది. గుంటూరు ఆర్ అండ్ బి శాఖలో ఉద్యోగిగా విధులు నిర్వర్తిస్తున్న డి జాన్ బాబు (55) మంగళవారం ఉదయం పట్టాలు దాటుతుండగా ఎక్స్‌ప్రెస్ రైలు ఢీకొని మృతి చెందినట్లు జి.ఆర్.పి ఎస్ఐ వెంకటాద్రి వివరాలు వెల్లడించారు. నాలుగో నంబరు పట్టాలపై మృతదేహం ఉన్నట్లు అందిన సమాచారం మేరకు ఘటనా స్థలానికి చేరుకున్న రైల్వే పోలీసులు శవ పంచనామాకు మృతదేహాన్ని తెనాలి ఏరియా ఆసుపత్రికి తరలించామాన్నారు. మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు.

ఫ్రెండ్లీ పోలీసింగ్‌ను అమలు చేయాలి : ఐజి త్రిపాఠి

ప్రజాశక్తి - పెదకాకాని

న్యాయం కోసం పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా నడుచుకోవాలని ఐజి సర్వ శ్రేష్ట త్రిపాఠి అన్నారు. మండల పరిధిలోని గొల్లమూడి గ్రామానికి చెందిన నడింపల్లి రవి కుమార్ ఎస్సైగా ప్రమోషన్ వచ్చిన సందర్భంగా ఐజి సర్వ శ్రేష్ట త్రిపాటిని మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఐజి త్రిపాఠి రవికుమార్ను అభినందించారు. 1983 బ్యాచ్‌కి చెందిన రవికుమార్ కానిస్టేబుల్‌గా బాధ్యతలు చేపట్టి హెడ్ కానిస్టేబుల్‌గా, ఏ ఎస్ ఐ గా అనేక పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహించారు. ప్రస్తుతం నల్లపాడు ఏ.ఎస్.ఐ విధులు నిర్వహిస్తూ ఎస్సైగా ప్రమోషన్ రావడంతో విధుల్లో బాధ్యతగా వ్యవహరించాలని పోలీస్ స్టేషన్ కు వచ్చిన బాధితులతో మర్యాదపూర్వకంగా మెలుగుతూ వారి సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించాలని తెలిపినట్లు రవికుమార్ తెలిపారు. సామాన్య రైతు కుటుంబం నుంచి ఎస్సైగా పదోన్నతి రావడం పట్ల వారి కుటుంబ సభ్యులు మరియు స్థానికులు అతనిని అభినందించారు

విపత్తుల నిర్వహణపై అవగాహన

ప్రజాశక్తి - పెదనందిపాడు

ప్రకృతి విపత్తుల సమయంలో ప్రమాదాల నివారణ గురించి ఎన్ డి ఆర్ ఎఫ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ దీపక్ కుమార్ ఆధ్వర్యంలో పెదనందిపాడులోని ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం తహశీల్దార్ హేనాప్రియ సహకారంతో ఎన్ డి ఆర్ ఎఫ్ విజయవాడ పదో బెటాలియన్ వారు విపత్తుల సమయంలో ప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.వరదల్లో చిక్కుకున్న ప్రజలను, రోడ్డు ప్రమాదంలో ఏదైనా జరిగితే ఎలా కాపాడుకోవాలో ప్రయోగాత్మకంగా వివరించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ ఏ చంద్రశేఖర్, వి శ్రీనివాసరావు డిప్యూటీ తహశీల్దార్ షేక్ కరిముల్లా, ఆర్ఐ సీనియర్ అసిస్టెంట్ సాహితీ మోహన్, ఎన్డిఆర్ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య

ప్రజాశక్తి-ఈపూరు

అనారోగ్యం,ఆర్థిక ఇబ్బందులు వెంటాడడంతో వ్యక్తి బలవన్మరణానికి పాల్పడిన సంఘటన మండలంలోని బొమ్మరాజుపల్లి గ్రామంలో మంగళ వారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన పందిరి నాగేశ్వరరావు (52)కు కొద్ది రోజులుగా తీవ్ర కడుపునొప్పితో అనారోగ్యం బారిన పడ్డాడు. దానికి తోడు ఆర్థిక ఇబ్బందులు, కడుపునొప్పి తాళలేక ఇంట్లో దూలానికి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతునికి భార్య వాణి, కుమారుడు, కుమార్తె ఉన్నారు. కుమారుడు బాలకృష్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ యు ఉమామహేశ్వరరావు తెలిపారు.

మహారాజశ్రీ పిడుగురాళ్ళ సివిల్‌జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
E.P. No. 7/2025 in O.S. No. 32/2020

బిట్వీన్ :
కొత్త రామసీత @ రామసీతమ్మ ... డిహెచ్ఆర్ / వాది
మరియు
కునాగు భాస్కరరావు ... జెడిఆర్ / ప్రతివాది

టు :
కునాగు భాస్కరరావు, తండ్రి : శ్రీ రంగయ్య, హిందువు, వయస్సు 55 సం॥లు, అడ్రస్ : హౌస్ నెం. 5-53, పిడుగురాళ్ళ టౌన్ & మండలం, పల్నాడుజిల్లా.

పై నెంబరు ఎగ్జిక్యూటివ్ పిటీషన్‌ను డిహెచ్ఆర్ ప్రామిసరీ నోటు దావా డిక్రీ అమలు నిమిత్తం మీపై దాఖలు చేయగా, సదరు పిటీషన్‌లో పై కోర్టువారు మీకు పలుమార్లు నోటీసులు పంపించిననూ మీరు తీసుకొని వుండలేదు. కావున పైన తెలిపిన ఇ.పి.లో మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనుటకు శ్రీ కోర్టువారు ది. 31-7-2025వ తేదీన వాయిదా వేసివున్నారు. సదరు వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, మీ వకీలు ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపనలు తెలుపుకొన గలరు. లేనియెడల సదరు ఇ.పి.ని మీ పరోక్షంగా తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి అనుమతితో)

ఉడతా కోటేశ్వరరావు,
అయుబ్ అహ్మద్,
అడ్వకేట్స్,
పిడుగురాళ్ళ టౌన్ & మండలం,
పల్నాడుజిల్లా.

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, GUNTUR
O.S. NO. 236/2020

Between :
Chaitanya Godavari Grameena Bank, rep. by its Branch Manager, Launchester Road, Guntur ... Plaintiff
AND
Kotagiri Venkata Chari & anothers .... Defendants

To,
D2 : Shaik Khasim Bee, W/o Khadar Vali, Muslim, R/o D.No. 19-7-70-214, 5th Lane, Kidambi Nagar, Kobbari Kayala Sambaiah Colony, Sangadigunta, Guntur.

NOTICE

పై నెంబరు దావాని ప్రతివాదుల నుండి (బిజినెస్ లోన్) బాకీ వసూలు పరచుకొను నిమిత్తం దాఖలు చేయగా అందుపై ప్రతివాదులకు అనేక మార్లు నోటీసులు పంపినను (కోర్టు ద్వారా) బుద్ధి పూర్వకంగా తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. శ్రీ కోర్టువారి ఆర్డరుపై ఈప్రకటన ద్వారా మీకు తెలియుటకు గాను పై నెంబరు దావా ది. 05-08-2025కు వాయిదా అయివున్నది. పైన చూపిన/తెలిపిన కోర్టులో స్వయంగా గానీ, అడ్వకేటుగారి ద్వారా గానీ హాజరు కాబడి మీ ఆక్షేపణలు తెలుపవలసినది. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించెదరు.

(By the Order of the Court)

G.Seshu Mohan,
వాది తరపు అడ్వకేట్
2/10 Brodipeta, guntur.
Ph : 9177566566

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, GUNTUR
O.S. NO. 232/2020

Between :
Chaitanya Godavari Grameena Bank, rep. by its Branch Manager, Launchester Road, Guntur ... Plaintiff
AND
Smt. Bandaru Chandra & Others .... Defendants

To,
D2 : Bandaru Srinu S/o Nancharaiah R/o D.No. 19-16-45, 1st Lane, Bavaji Nagar, Sangadigunta, Guntur.
Guntur Town & JCJCJ

NOTICE

పై నెంబరు దావాని ప్రతివాదుల నుండి (బిజినెస్ లోన్) బాకీ వసూలు పరచుకొను నిమిత్తం దాఖలు చేయగా అందుపై ప్రతివాదులకు అనేక మార్లు నోటీసులు పంపినను (కోర్టు ద్వారా) బుద్ధి పూర్వకంగా తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. శ్రీ కోర్టువారి ఆర్డరుపై ఈప్రకటన ద్వారా మీకు తెలియుటకు గాను పై నెంబరు దావా ది. 18-8-2025కు వాయిదా అయివున్నది. పైన చూపిన / తెలిపిన కోర్టులో స్వయంగా గానీ, అడ్వకేటుగారి ద్వారా గానీ హాజరు కాబడి మీ ఆక్షేపణలు తెలుపవలసినది. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించెదరు.

(By the Order of the Court)

G.Seshu Mohan,
వాది తరపు అడ్వకేట్
2/10 Brodipeta, guntur.
Ph : 9177566566

దావా సమన్లు
IN THE COURT OF THE HON□BLE V ADDL. CIVIL JUDGE(JUNIOR DIVISION):: GUNTUR
OS No: 1231/ 2021

Between:
State Bank Of India,SMEC,Guntur,Rep.by t□s Chief Manager ...Plaintiff
And
Sri Shaik Nazeer□.. Defendant
To.
Sri Shaik Nazeer,S/o. Mohammed Galib, R/o.# 15-8-109/1, Zakeer Hussain Nagar, Nandhivelugu Road, Old Guntur, Guntur.

పై నెంబరు దావాను వాది, బ్యాంకుకు రావలసిన బాకీ వసూలు నిమిత్తం దాఖలు చేయగా సదరు దావాలో ప్రతివాది అయిన మీకు పై కోర్టు నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది:12-08-2025 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం మీ పరోక్షంగా విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:12-08-2025

కె.వి.ఆర్.హెచ్.ప్రసాద్,
వాది తరపు అడ్వకేట్,
రవీంద్ర నగర్, గుంటూరు.

దావా సమన్లు
IN THE COURT OF THE HON□BLE PRL.CIVIL JUDGE(JUNIOR DIVISION):: GUNTUR
OS No: 1013/ 2022

Between:
State Bank Of India,SMEC,Guntur,Rep.by t□s Chief Manager ...Plaintiff
And
Yanamala Mary Suseela □.. Defendant
To.
Yanamala Mary Suseela, W/o.Samiyelu,, R/o. #121-5-10/93, Swarnadhara Nagar, Guntur

పై నెంబరు దావాను వాది, బ్యాంకుకు రావలసిన బాకీ వసూలు నిమిత్తం దాఖలు చేయగా సదరు దావాలో ప్రతివాది అయిన మీకు పై కోర్టు నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది:25-08-2025 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం మీ పరోక్షంగా విచారించి తీర్మానించ బడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:25-08-2025

కె.వి.ఆర్.హెచ్.ప్రసాద్,
వాది తరపు అడ్వకేట్,
రవీంద్ర నగర్, గుంటూరు.

దావా సమన్లు
IN THE COURT OF THE HON□BLE PRL. CIVIL JUDGE(JUNIOR DIVISION):: GUNTUR
OS No: 1271/ 2021

Between:
State Bank Of India,SMEC,Guntur,Rep.by t□s Chief Manager ....Plaintiff
And
M/s. Sri Likitha Enterprises ,Rep. By its Prop.Makineni Anita □.. Defendant
To.
M/s. Sri Likitha Enterprises ,Rep. By its Prop.Makineni Anita, R/o. Shop No.3, Ground Floor, West Krishna Plaza, Opp. Kalanikethan Show Room, Lakshmipuram Main Road,Guntur.

పై నెంబరు దావాను వాది, బ్యాంకుకు రావలసిన బాకీ వసూలు నిమిత్తం దాఖలు చేయగా సదరు దావాలో ప్రతివాది అయిన మీకు పై కోర్టు నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది:26-08-2025 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం మీ పరోక్షంగా విచారించి తీర్మానించ బడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:26-08-2025

కె.వి.ఆర్.హెచ్.ప్రసాద్,
వాది తరపు అడ్వకేట్,
రవీంద్ర నగర్, గుంటూరు.

GENERAL NOTICE
IN THE COURT OF THE PRL.DIST.JUDGE:: GUNTUR
G.W.O.P.NO.964/2025

Between:
Shaik Nandigama Shakeela,W/o. Late Shaik Nandigama Bhuri Saida,R/o. Door No. 3- 49/A, Hassanabad Village, Krosuru Mandal, Guntur District. .... Petitioner
And
Nil .. ... Respondents

పై నెంబరు జి.డబ్ల్యూ.జి.పి.లోని పిటీషనరు మైనర్లు అయిన 1)షేక్ నందిగామ మునీర్, 2) షేక్ నందిగామ ఇర్షాన,3) షేక్ నందిగామ మాబు హుస్సేన్, 4) షేక్ నందిగామ ఇమ్రాన మరియు చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు, (ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు) హస్సనాబాద్ బ్రాంచ్ నందు గల బంగారు ఆభరణాలు తీసుకొనుటకు గార్డియన్ గా నియమించమని కోరుతూ పిటీషన్ దాఖలు చేయగా సదరు పిటీషనులో ఎవరికైనా ఏవిధమైన అభ్యంతరములు వగైరాలు ఉంటే తెలుపు కొనవలసినదిగా శ్రీ కోర్టు వారు జనరల్ నోటీసు నిమిత్తం ది.20-08-2025కి వాయిదా వేసినారు. కావున ఆక్షేపణలు ఉన్నవారు వాయిదా రోజు ఉ.గం. 10-30ని.లకు పై కోర్టు వారి యెదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)
వాయిదా తేది:20-08-2025

యం.శేఖర్ బాబు,
పిటీషనరు తరపు అడ్వకేట్,
2/1 అరండల్ పేట, గుంటూరు,

Notice
IN THE COURT OF THE I ADDL.DIST.JUDGE:: GUNTUR
A.S.No.217/2023

Between:
Thalluri Subba Rao ... Appellant
And
Thalluri Srinivasa Rao & Others ....Respondents

To,
R-3: Epuri Ravi,S/o. Bhaskara Rao,R/o. Vengalayapalem Village, Guntur Rural Mandal & Dist.
R-5: Yarramsetty Musalaiah, S/o.Mangaiah,
R-5: Kasimsetty Stirama Murthy, S/o.Jagannadham,
R-6: Kasimsetty Ramarao, S/o.Adamaiah,
R-4 to R-6 are R/o. Hassanabad, Krosuru Mandal, Sattenapalli DMC, Guntur Dt.

పై నెంబరు అప్పీలు దావాలో 3 నుండి 6వ రెస్పాండెంట్లు అయిన మీకు పై కోర్టు వారి నుండి నోటీసులు పంపించినను మీకు ముట్టనందున మీకు నోటీసులు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని శ్రీ కోర్టు వారు ది.24-07-2025కి వాయిదా వేసినారు.కావున వాయిదా రోజు ఉ.గం.10-30 ని.లకు పై కోర్టు వారి యెదుట మీరు స్వయంగా కాని లేదా మీ తరపు అడ్వకేట్ ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు.లేనిచో మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

వాయిదా తేది.24-07-2025

కె.కృష్ణ కిషోర్,
అప్పీలెంటు తరపు అడ్వకేట్, గుంటూరు.

దావా సమన్లు
IN THE COURT OF THE HON□BLE V ADDL. CIVIL JUDGE(JUNIOR DIVISION):: GUNTUR
OS No: 618/ 2022

Between:
State Bank Of India,SMEC,Guntur,Rep.by t□s Chief Manager....Plaintiff
And
Muthakani Rajesh□.. Defendant
To.
Muthakani Rajesh, S/o.Chinna, R/o.#7-6-846/69, 8th Line, Rajiv Gandhi Nagar, Guntur.

పై నెంబరు దావాను వాది, బ్యాంకుకు రావలసిన బాకీ వసూలు నిమిత్తం దాఖలు చేయగా సదరు దావాలో ప్రతివాది అయిన మీకు పై కోర్టు నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది:29-08-2025 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం మీ పరోక్షంగా విచారించి తీర్మానించ బడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:29-08-2025

కె.వి.ఆర్.హెచ్.ప్రసాద్,
వాది తరపు అడ్వకేట్,
రవీంద్ర నగర్, గుంటూరు.

దావా సమన్లు
IN THE COURT OF THE HON□BLE V ADDL. CIVIL JUDGE(JUNIOR DIVISION):: GUNTUR
OS No: 562/ 2022

Between:
State Bank Of India,SMEC,Guntur,Rep.by t□s Chief Manager ....Plaintiff
And
Thalluri Kasaiah □.. Defendant
To.
Thalluri Kasaiah, S/o. Subba Rao, R/o. #7-6-846/176, 10th Line, Sivanagaraju Colony, Guntur.

పై నెంబరు దావాను వాది, బ్యాంకుకు రావలసిన బాకీ వసూలు నిమిత్తం దాఖలు చేయగా సదరు దావాలో ప్రతివాది అయిన మీకు పై కోర్టు నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది:01-08-2025 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం మీ పరోక్షంగా విచారించి తీర్మానించ బడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:01-08-2025

కె.వి.ఆర్.హెచ్.ప్రసాద్,
వాది తరపు అడ్వకేట్,
రవీంద్ర నగర్, గుంటూరు.

దావా సమన్లు
IN THE COURT OF THE HON□BLE V ADDL. CIVIL JUDGE(JUNIOR DIVISION):: GUNTUR
OS No: 411/ 2023

Between:
State Bank Of India,SMEC,Guntur,Rep.by t□s Chief Manager ....Plaintiff
And
Mohammad Nainur Rahman.. Defendant
To.
Mohammad Nainur Rahman,S/o. Mohammad Magdoom, R/o.#52-5-485, 4th Line, Gunturuvari Thota, Kothapeta, Guntur

పై నెంబరు దావాను వాది, బ్యాంకుకు రావలసిన బాకీ వసూలు నిమిత్తం దాఖలు చేయగా సదరు దావాలో ప్రతివాది అయిన మీకు పై కోర్టు నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయు చున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది:29-08-2025 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం మీ పరోక్షంగా విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:29-08-2025

కె.వి.ఆర్.హెచ్.ప్రసాద్,
వాది తరపు అడ్వకేట్,

దావా సమన్లు
IN THE COURT OF THE HON□BLE V ADDL. CIVIL JUDGE(JUNIOR DIVISION):: GUNTUR
OS No:706/ 2022

Between:
State Bank Of India,SMEC,Guntur, Rep.by it□s Chief Manager. ...Plaintiff
And
Thokala Raja Rao□ .. Defendant
To.
Thokala Raja Rao,S/o.Samuel, R/o.#17-6-9/2, 3rd Line, Anandpeta,Guntur.

పై నెంబరు దావాను వాది, బ్యాంకుకు రావలసిన బాకీ వసూలు నిమిత్తం దాఖలు చేయగా సదరు దావాలో ప్రతివాది అయిన మీకు పై కోర్టు నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది:01-08-2025 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం మీ పరోక్షంగా విచారించి తీర్మానించ బడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:01-08-2025

కె.వి.ఆర్.హెచ్.ప్రసాద్,
వాది తరపు అడ్వకేట్,

దావా సమన్లు
IN THE COURT OF THE HON□BLE V ADDL. CIVIL JUDGE (JUNIOR DIVISION):: GUNTUR
OS No: 134/ 2023

Between:
State Bank Of India,SMEC,Guntur,Rep.by t□s Chief Manager ....Plaintiff
And
Gurrala Brahmam □.. Defendant
To.
Gurrala Brahmam,S/o.Sambiah,R/o. # 1-8-18, Boddurayi, Gujjanagundla Guntur

పై నెంబరు దావాను వాది, బ్యాంకుకు రావలసిన బాకీ వసూలు నిమిత్తం దాఖలు చేయగా సదరు దావాలో ప్రతివాది అయిన మీకు పై కోర్టు నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది:29-08-2025 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం మీ పరోక్షంగా విచారించి తీర్మానించ బడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:29-08-2025

కె.వి.ఆర్.హెచ్.ప్రసాద్,
వాది తరపు అడ్వకేట్,
రవీంద్ర నగర్, గుంటూరు.

మృతదేహాలను పరిశీలిస్తున్న జీవీ ఆంజనేయులు, మల్లికార్జునరావు

మృతుల కుటుంబాలకు సాయం

ప్రజాశక్తి - వినుకొండ

శావల్యాపురం మండలం కనమర్లపూడి వద్ద రోడ్డు ప్రమాదంలో మృతుల కుటుంబాలను డిసిసిబి పర్సన్ ఇన్‌ఛార్జి మక్కెన మల్లికార్జునరావుతో కలిసి ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు మంగళవారం పరామర్శించారు. వ్యక్తిగతంగా, ప్రభుత్వపరంగా వారికి అన్నివిధాలుగా అండగా ఉంటామని చెప్పారు. వినుకొండ ప్రభుత్వ ఆస్పత్రిలో మృతదేహాలను సందర్శించి నివాళులర్పిచిన జీవీ ఆంజనేయులు... శివశక్తి లీలా అండ్ అంజన్ ఫౌండేషన్ ద్వారా మృతుల కుటుంబాలకు రూ.10వేల చొప్పున ఆర్థిక సాయం అందజేశారు. బాధితుల్లో ఒకరికి టిడిపి సభ్యత్వం ఉందని, వారికి పార్టీపరంగా వచ్చే బీమా పరిహారం వేగంగా వచ్చేలా చూస్తామని అన్నారు. వర్షాకాలం నేపథ్యంలో వాహనాలు నడిపేవారు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

పీఎం శ్రీ పాఠశాలను సందర్శించిన డిఇఒ

ప్రజాశక్తి - పెదకూరపాడు : మండలంలోని పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను పల్నాడు జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్.చంద్రకళ మంగళవారం పరిశీలించారు. పాఠశాల ఆవరణం, వసతులు విద్యార్థుల భవిష్యత్తుకు ఒక వరమన్నారు. అటల్ ల్యాబ్, వోకేషనల్ ల్యాబ్, లైబ్రరీ వర్క్, రాంప్ రైలింగ్, కిచెన్ గార్డెన్, రెయిన్ వాటర్ హార్వెస్టింగ్, క్రీడా మైదానం పనులను తనిఖీ చేసి త్వరగా పూర్తి చేయాలని సూచించారు. విద్యార్థుల సామర్థ్యాన్ని పరిశీలించిన అనంతరం బోధనపై ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. పదో తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. కార్యక్రమంలో ఎఎంఒ పూర్ణచంద్రరావు, ఎంఇఒ-2 టి.సత్యనారాయణ, హెచ్‌ఎం ఎ.శ్రీనివాసరెడ్డి, ఎఇ ఎ.శ్రీనివాసరెడ్డి, క్లస్టర్ సిఆర్‌ఎంటి శివ పాల్గొన్నారు.

వ్యాసరచనలో కె-రిడ్జ్ విద్యార్థులకు పతకాలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : స్వీయ ఆధారిత భారతదేశాన్ని నిర్మించడానికి 'నేను చేసే ఐదు పనులు' (ఫైవ్ థింగ్స్ ఐ విల్ డు టు బిల్డ్ ఏ సెల్ఫ్-రిలయంట్ ఇండియా) అంశంపై టాటా కంపెనీ ఆధ్వర్యంలో నిర్వహించిన జూనియర్, సీనియర్ స్థాయి వ్యాసరచన పోటీల్లో నరసరావుపేట మండలం జొన్నలగడ్డలోని కె-రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరచి, జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారని స్కూల్ చైర్మన్ నాతాని వెంకటేశ్వర్లు మంగళవారం తెలిపారు. వ్యాసరచన పోటీల్లో పి.వెంకట శ్రీజాహ్నవి (7వ తరగతి), ఎ.దేవిదీక్ష (9వ తరగతి) బంగారు పతకాలను, షేక్.అబ్దుల్ లతీఫ్ (6వ తరగతి), కావ్యశ్రీ భాయ్ (9వ తరగతి) రజతం పతకాలను, కె.సాయి సంప్రీత్ (8వ తరగతి), సిహెచ్.హరితేజస్వి (9వ తరగతి) కాంస్య పతకాలను పొందారని వివరించారు. వీరిని ప్రిన్సిపల్ జి.బర్నబాస్, డైరెక్టర్ కె.నాసరయ్య, క్యాంపస్ ఇంచార్జ్ కోట బాపూజీ, టాటా సంస్థ ప్రతినిధులు సందీప్, రామాంజనేయులు అభినందించారు.

సమ్మె తాత్కాలిక విరమణ

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

మున్సిపల్ పారిశుధ్య ఇంజినీరింగ్ కార్మికుల సమ్మెలో భాగంగా మంగళవారం పట్టణంలో కార్మికులు భిక్షాటన చేశారు. సిఐటియు మండల కార్యదర్శి తెలకపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ 10 రోజులుగా కార్మికుల సమ్మె చేస్తుంటే ప్రభుత్వం కాలయాపన చేస్తూ అరకొర వేతనాలు పెంచి సరిపెడుతోందని, విమర్శించారు. ఇతర కార్మిక సంఘాలు కలిసి రాకపోవడం వలన కార్మికులకు మెరుగైన జీతాలు, సౌకర్యాలకై పూర్తి స్థాయిలో పోరాటం చేయలేకపోయామని, మున్సిపల్ శాఖ మంత్రి పి.నారాయణతో యూనియన్ బృందంతో చర్చల సందర్భంగా సమ్మె కాలపు డిమాండ్లను, తల్లికి వందనం రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెన్షన్ తదితర డిమాండ్లను ముఖ్యమంత్రితో చర్చించి అమలు చేస్తామని హామీ ఇవ్వడంతో తాత్కాలికంగా సమ్మెను వచ్చేనెల 4వ తేదీ వరకు వాయిదా వేసినట్లు చెప్పారు. అనంతరం ప్రభుత్వం తన మాటను నిలబెట్టుకోకుంటే 5వ తేదీ నుండి తదుపరి కార్యాచరణ ఉంటుందని చెప్పారు. ఈ క్రమంలో రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు తాత్కాలికంగా సమ్మె విరమించినట్లు తెలిపారు. సమ్మెకు సంఘీభావం తెలిపి మద్దతుగా నిలిచిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. మధు, పవన్ కుమార్, రమేష్, విజయ్, సురేష్, నాగూర్‌వలి, రత్నకుమార్, నాగేశ్వరరావు, కొండలు, వీరమ్మ, మేరీ ప్రసన్న, మార్తమ్మ, లక్ష్మి, కృష్ణవేణి పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మాచర్ల

స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదురుగా ప్రధాన రహదారిపై కార్మికులు రెండో రోజు సమ్మె శిబిరాన్ని కొనసాగించారు. సిఐటియు నాయకులు వై.సురేష్ మాట్లాడారు. వి.వెంకటరావు, కె.రమణ, కుమారి, అనసూర్య, సాగర్‌బాబు, డి.రమణ, బి.రమణ, తిరుపతమ్మ, దుర్గయ్య, వై.గురవయ్య, యాకోబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేరళ మాజీ సిఎం అచ్యుతానందన్ చిత్రపటానికి కార్మికులు, నాయకులు పూలమాలలేసి నివాళులర్పించారు.

మాచర్ల పట్టణ సమగ్రాభివృద్ధికి నూతన మాస్టర్ ప్లాన్

ప్రజాశక్తి - వెల్దుర్తి

మాచర్ల పట్టణ సమగ్రాభివృద్ధి కోసం రూపొందించిన మాస్టర్‌ప్లాన్‌పై మున్సిపల్ కమిషనర్ వేణుబాబు, టౌన్‌ప్లానింగ్ అధికారులతో వెల్దుర్తిలోని తన కార్యాలయంలో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి మంగళవారం సమీక్షించారు. మాచర్ల పట్టణం, రాయవరం కలుపుకుని రెసిడెన్సిషియల్, నాన్ రెసిడెన్సిషియల్, ఇండస్ట్రియల్, రోడ్స్ వంటివి జోన్స్ ఎక్కడెక్కడ ఉండాలనే దానిపై చర్చించారు. పెరుగుతున్న జనాభా దష్ట్యా కొన్ని మార్పులను ఎమ్మెల్యే సూచించారు. దీనికోసం 27 ఏళ్ల క్రితం ఉన్న టౌన్ ప్లానింగ్‌ను పునరుద్ధరించనున్నారు. జనావాసాలకు దూరంగా పరిశ్రమలు, దగ్గరగా కమర్షియల్ బిజినెస్ సముదాయాల ఏర్పాటుకు ప్రస్తుత టౌన్ ప్లానింగ్‌లో మార్పులు చేయను న్నారు. రహదార్ల విస్తరణ కోసం స్థలాన్ని కేటాయిస్తూ ప్లానింగ్‌లో సబ్ డివిజన్ చేయనున్నారు. ఈ మార్పులను ప్రజలకు తెలపడానికి ప్రజాదర్బార్ తరహాలతో సభలు ఏర్పాటు చేయనున్నారు. ముందుగా ఉన్నతాధికారుల ఆమోదం మేరకు డ్రాఫ్ట్ నోటిఫికేషన్ తయారు చేసి, అధికారులు, ప్రజాప్రతినిధులతో చర్చిస్తారు. వారి ఆమోదంతో మాస్టర్ ప్లాన్‌లో పొందుపర్చిన జోన్లపై ప్రజల అభ్యంతరాలను కోరతారు. అనంతరం చిన్న చిన్న మార్పులతో మాస్టర్ ప్లాన్ తయారు చేయనున్నట్లు మున్సిపల్ కమిషన్ వేణుబాబు వివరించారు.

ఇదిలా ఉండగా మండల కేంద్రమైన వెల్దుర్తిలో ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి పర్యటించారు. నూతనంగా నిర్మించాల్సిన రోడ్లు, ప్రభుత్వ భవనాలను పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రంలోని మౌళిక వసతులను తనిఖీ చేశారు. అభివృద్ధి చేయవల్సిన పనులను గుర్తించి, ప్రణాళికలను సిద్ధం చేయాలని నాయకులకు సూచించారు. అనారోగ్యంతో బాధపడు తున్న వారిని పరామర్శించారు. నాయకులు జూలకంటి చిరంజీవిరెడ్డి, జూలకంటి వెంకటరెడ్డి, పి.గుర్వారెడ్డి, జె.అక్కిరెడ్డి, హనిమిరెడ్డి, భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

అన్నదాత సుఖీభవ కోసం నేడు దరఖాస్తులివ్వండి : డిఎఒ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

అన్నదాత సఖీభవ పథకంలో పేర్లు లేని లబ్ధిదారులు బుధవారంలోగా రైతుసేవా కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలని పల్నాడు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎం.జగ్గారావు సూచించారు. నరసరావుపేట మండలం లింగంగుంట్ల, అల్లూరివారిపాలెం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యాక్రమాల్లో మంగళవారం పాల్గొన్న ఆయన మాట్లాడుతూ కౌలు రైతులు కౌలు గుర్తింపు కార్డు కోసం దరఖాస్తు చేసుకోవాలని, పంటలన్నింటినీ ప్రధానమంత్రి ఫసల్ బీమా పథకం కింద వరికి ఎకరానికి రూ.80 చొప్పున వచ్చేనెల 15లోపు చెల్లించాలని చెప్పారు. నరసరావుపేట సహాయ వ్యవసాయ సంచాలకులు కెవి శ్రీనివాసరావు మాట్లాడుతూ విత్తన ఎంపిచ శుద్ధి ప్రాధాన్యాన్ని వివరించారు. ప్రధాన మంత్రి ఫసల్ బీమా కింద మినుము, పెసర, కంది పంటలకు ఈనెల 30లోపు రైతు సేవా కేంద్రాల్లో ప్రీమియం చెల్లించాలన్నారు. కార్యక్రమంలో అధికారులు వి.హనుమంతరావు, ఐ.శాంతి, బ్రహ్మయ్య, సామంత్‌రెడ్డి పాల్గొన్నారు.

కేరళను ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దిన అచ్యుతానందన్

ప్రజాశక్తి-సత్తెనపల్లి

కేరళ రాష్ట్రాన్ని మోడల్ రాష్ట్రంగా తీర్చిదిద్దిన ఆ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి విఎస్ అచ్యుతానందన్ మృతి దేశానికి, సిపిఎం ఉద్యమానికి తేరని లోటని సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయకుమార్ అన్నారు. స్థానిక పుతుంబాక భవన్‌లో సిపిఎం పట్టణ కార్యదర్శి డి.విమల అధ్యక్షతన అచ్యుతానందన్ సంస్మరణ సభ మంగళవారం నిర్వహించారు. విజయ్ కుమార్ మాట్లాడుతూ అచ్యుతానందన్ చదువు పాఠశాల చదువుల వరకే పరిమితమైనప్పటికీ సిపిఎం ఉక్కు క్రమశిక్షణే ఆయన్ను ముఖ్యమంత్రి స్థాయి వరకు తీసుకువెళ్లిందని అన్నారు. పార్టీ నిబంధనలకు కట్టుబడి ఉండే ఆంతరంగిక పోరాటం చేశారని అన్నారు. సమ సమాజ నిర్మాణానికై అనేక ప్రజా ఉద్యమాలు నడిపారని, అనేక నిర్బంధాలే కాక చిత్రహింసలు కూడా అనుభవించారని తెలిపారు. సిపిఎం రాష్ట్ర కమిటీ మాజీ సభ్యులు గద్దె చలమయ్య మాట్లాడుతూ అచ్యుతానందన్ జీవితం కష్టజీవుల అభ్యున్నతికి అంకితం చేశారని అన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకు వెళ్లేందుకు మనమందరం కృషి చేయడమే నిజమైన నివాళి అని అన్నారు. ముందుగా అచ్యుతానందన్ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. సిపిఎం మండల కార్యదర్శి పి.మహేష్, నాయకులు కె.శివదుర్గారావు, ఎ.వీరబ్రహ్మం, పి.సూర్యప్రకాశరావు, జి.సుసులోవ్, కె.ప్రభాకర్, జె.రాజ్‌కుమార్, ఐ.లింగయ్య, ఎస్.వెంకటేశ్వర్లు, జి.ఉమశ్రీ, జి.రజిని, ఐ.అరుణ, టి.లక్ష్మి, జె.స్పందన పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ముప్పాళ్ల

మండలంలోని మాదల సిపిఎం కార్యాలయంలో అచ్యుతానందన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన సంతాప సభలో సిపిఎం మండల కార్యదర్శి జి.బాలకృష్ణ మాట్లాడారు. ఎం.వెంకటరెడ్డి, జి.జాలయ్య, కె.సాంబశివరావు, సిహెచ్.నాగమల్లేశ్వరరావు, ఐ.వెంకటరెడ్డి, పి.సైదాఖాన్, కె.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

తాడేపల్లిలో

ఉండవల్లిలో

తుళ్లూరులో

సిపిఎం నేత అచ్యుతానందన్‌కు ఘన నివాళి

ప్రజాశ క్తి - విలేకర్ల యంత్రాంగం

కేరళ మాజీ ముఖ్యమంత్రి, సిపిఎం పూర్వ పోలిట్ బ్యూరో సభ్యులు వి ఎస్ అచ్యుతానందన్ జీవితం పార్టీ కార్యకర్తలు అధ్యయనం చేయాలని నాయకులు పిలుపిచ్చారు. కష్టజీవుల కుటుంబం నుండి వచ్చిన అచ్యుతానందన్ చివరి వరకు పేదల అభ్యున్నతి కోసం పనిచే శారని కొనియాడారు. మంగళవారం జిల్లాలో సిపిఎం నేత అచ్యుతా నందన్ చిత్రపటాలకు పూలమా వేసి సిపిఎం, ప్రజాసంఘాల నాయకులు ఘన నివాళు లర్పించారు. తాడేపల్లి మేకా అమరారెడ్డి భవన్‌లో సిపిఎం నాయకులు సిపిఎం పట్టణ కార్యదర్శి బూరుగ వెంకటేశ్వర్లు, నాయకులు పల్లె కృష్ణ,డి వెంకటరెడ్డి, జొన్నా శివశంకరరావు తదితరులు నివాళులర్పించారు. ఉండవల్లి సిపిఎం కార్యాలయంలో సిహెచ్ సుందర్ రావు అధ్యక్షతన అచ్యుతానందన్ సంతాప సభ నిర్వహించారు. కేరళ రాజకీయాల్లో చెరగనిముద్ర వేసిన అచ్యుత నందన్ మృతి కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు అని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం భాస్కరయ్య, సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం రవి అన్నారు. ఫిరంగిపురం మండలం పొనుగుపాడులో సిపిఎం నాయకులు కొంగర రాఘవయ్య, ఎస్‌కె మస్తాన్‌వలి తదితరులు అచ్యుతానందన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తళ్లూరులో అచ్యుతా నందన్ చిత్రపటానికి సిపిఎం తుళ్లూరు శాఖ ఆధ్వర్యంలో నాయకులు జొన్నకూటి నవీన్ ప్రకాష్,పేరం బాబురావు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అరుణ పతాకాన్ని అవనతం చేశారు. మేడికొం

దుగ్గిరాలలో

డూరులో సిపిఎం నాయకులు బొట్ల రామకృష్ణ, కార్మిక సంఘాల నాయకులు నివాళులర్పించారు. దుగ్గిరాలలో స్థానిక ప్రజాసంఘాల కార్యాలయంలో అచ్యు తానందన్ చిత్రపటానికి నాయకులు జెట్టి బాలరాజు వై బ్రహ్మేశ్వర రావు బి అమ్మిరెడ్డి తదితరులు నివాళులర్పించారు. పెదనందిపాడులో తేళ్ల నారాయణ విజ్ఞాన కేంద్రంలో సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో నాయకులు జంపని రామారావు ,మండల కార్యదర్శి దొప్పలపూడి రమేష్ బాబు తదితరులు నివాళులర్పించారు.

పాతగుంటూరులో నిలిచిన వర్షపు నీటిని పరిశీలిస్తున్న అరుణ

ఇళ్ల మధ్యలో వర్షపు నీటిని తొలగించాలి : సిపిఎం

ప్రజాశక్తి-గుంటూరు

గత నాలుగు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో అనేక లోతట్టు కాలనీలు జలమయం అయ్యాయని, వెంటనే అక్కడి నీటిని తొలగించాని సిపియం జిల్లా కమిటీ సభ్యులు లక్కా అరుణ డిమాండ్ చేశారు. మంగళవారం సిపిఎం నాయకులు స్థానిక పాతగుంటూరులోని శ్రామికనగర్, వివిధ ప్రాంతాల్లో పర్యటించి, ఇళ్ల మధ్యలో నిలిచిన వర్షపు నీటిని పరిశీలించారు. శ్రామిక నగర్, యన్నంవారి వీధి, చెన్నం వారి వీధి, బాలాజీ నగర్ ప్రాంతాల్లో లోతట్టు ప్రాంతాల్లో వర్షపు నీటిని తొలగించేందుకు శాశ్వత పరిష్కారం చూపాలని అరుణ కోరారు.

న్యాయమైన కార్మికుల సమస్యలను పరిష్కరించాలి : సిఐటియు

మంగళగిరిలో మున్సిపల్ కార్మికులు మానవహారం

మున్సిపల్ కార్మికులు మానవహారం..
మంగళగిరి పోలీసుల అత్యుత్సాహం..

ప్రజాశక్తి మంగళగిరి

ఇంజనీరింగ్ కార్మికులు, పారిశుధ్య కార్మికులు, ఇతర కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సిఐటియు ఆధ్వర్యంలో జరుగుతున్న సమ్మె మంగళవారం నాటికి 10వ రోజు కి చేరింది. మంగళగిరి గౌతమ్ బుద్ధ రోడ్డుపై మానవహారం కార్యక్రమం నిర్వహించారు. మంగళగిరి కార్పొరేషన్ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన సమ్మె శిబిరాన్ని సిఐటియు జిల్లా నాయకులు ఎస్ ఎస్ చెంగయ్య, ఎం రవి పట్టణ కార్యదర్శి ఎం బాలాజీ లు మాట్లాడుతూ న్యాయమైన కోరికల కోసం చేస్తున్న మున్సిపల్ కార్మికుల సమ్మెకు మద్దతు తెలియజేశారు. పది రోజులుగా సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణ మని అన్నారు. ప్రభుత్వం ఇంజనీరింగ్ కార్మికులకు ఇచ్చిన జీవో వలన ఉపయోగం లేదని వారన్నారు. అరకొరగా వేతనాలు పెంచారు తప్ప, 26,000 వేతనం పూసే లేదని అన్నారు. అదేవిధంగా మున్సిపల్ కార్మికులందరికీ సంక్షేమ పథకాలు వర్తింపచేయాలనే డిమాండ్ ను కూడా పరిష్కారం చేయాలని కోరారు. అప్పటివరకు సమ్మె కొనసాగుతుందని హెచ్చరించారు. వెంటనే మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ కలగజేసుకొని వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 36 ప్రకారం వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఫెడరేషన్ నాయకులు ఎం శ్రీనివాసరావు, కే శ్రీనివాసరావు, వి శ్రీనివాసరావు, కే గోపి, కేదార్నాథ్, ప్రకాష్, సాంబశివరావు, రమణయ్య, దుర్గారావు పాల్గొన్నారు.

ఎర్రబాలెం సమ్మె శిబిరంలో పాల్గొన్న ఎం రవి

పోలీసుల అత్యుత్సాహం..: కాగా కార్పొరేషన్ కార్యాలయం ఎదుట గౌతమ్ బుద్ధ రోడ్డుపై మానవహారం కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా పోలీసులు రంగ ప్రవేశం చేసి అనుమతి లేదంటూ కార్మికులను నెట్టివేయడానికి ప్రయత్నించారు. దీంతో వెంటనే సిఐటియు నాయకులు ఎం రవి, ఎస్ ఎస్ చెంగయ్య, పట్టణ కార్యదర్శి ఎం బాలాజీ, ఫెడరేషన్ నాయకులు పోలీసులతో మాట్లాడారు. మున్సిపల్ కార్మికుల న్యాయమైన కోరికల కొరకు తాము రోడ్డు ఎక్కితే పోలీసులు ఇలా ప్రవర్తించడం ఏమిటని అడ్డుకున్నారు. కొంతసేపు ఉద్రిక్తత వాతావరణం నెలకొంది.

ఎర్రబాలెంలో సమ్మె శిబిరం వద్ద వంటా వార్పు

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోరుతూ చేపట్టిన నిరసన పదో రోజుకు చేరుకుంది. సమ్మె శిబిరం వద్ద కార్మికులను ఉద్దేశించి సిఐటియు జిల్లా నాయకులు ఎస్ చెంగయ్య , ఎం రవిలు మాట్లాడారు. ఇప్పటికైనా ప్రభుత్వం, మున్సిపల్ శాఖ మున్సిపల్ కార్మికుల న్యాయమైన డిమాండ్లపై స్పష్టత ఇవ్వాలని చెంగయ్య, రవి కోరారు. కార్మికుల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని భవిష్యత్ కార్యాచరణను రూపొందిస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు బాలాజీ, కెవిపిఎస్ నాయకులు వై కమలాకర్, మున్సిపల్ యూనియన్ నాయకులు టి బాబు, ఓ రామారావు, టి ఆదిలక్ష్మి, కే కోటేశ్వరి, ఎం పార్వతి, ఎన్ దివ్య, తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

ప్రజాశక్తి - తాడేపల్లి

పారిశుధ్యకార్మికులు తమ న్యాయమైన

తాడేపల్లిలో

డిమాండ్ల సాధన కోసం చేస్తున్న సమ్మెను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి పరిష్కరించాలని సిఐటియు తాడేపల్లి పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు డిమాండ్ చేశారు. సమ్మెలో భాగంగా మంగళవారం తాడేపల్లి మున్సిపల్ జోనల్ కార్యా లయం ముందు పెద్ద ఎత్తు న హాజరైన కార్మికులు ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా జరిగిన సభకు సిఐటియు నాయకులు బూరుగ వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు.సిఐటియు రాజధాని డివిజన్ నాయ కులు ఎం రవి. సిఐటి యు నాయకులు దొంతి రెడ్డి వెంకట్ రెడ్డి పల్లె కృష్ణ తదితరులు కార్మికులకు మద్దతు తెలిపి ప్రసంగించారు.

తెనాలిలో మానవహారంతో నిరసన

ప్రజాశక్తి తెనాలి

సమస్యలపై చర్చించకుండా ఏకపక్ష నిర్ణయాలు తీసుకుని జీవోలు జారీ చేయడం తగదని సిఐటియు జిల్లా కార్యదర్శి కె బాబు ప్రసాద్ అన్నారు. మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం కార్మికులు చేస్తున్న సమ్మెకు మద్దతుగా మున్సిపల్ పారిశుధ్య కార్మిక సంఘం ఆధ్వర్యంలో మానవహారంగా ఏర్పడి సమస్యలపై నినాదాలు చేశారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు ఎం. పద్మ , పి విజయలక్ష్మి, దార్ల పద్మ, కె సుశీల, వి లక్ష్మీనారాయణ, గోపి, సుజాత, మరియమ్మ, దుర్గా ప్రసాద్, సుధాకర్ పాల్గొన్నారు.

తెనాలిలో

పొగాకు మండెలను పరిశీలిస్తున్న రైతు సంఘం నాయకులు

పొగాకు రైతుల్ని ఆదుకోవాలి

ప్రజాశక్తి - పెదనందిపాడు

ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాలకు గత ఏడాది ఖరీఫ్ లో పొగాకు సాగు చేసి నిల్వ ఉంచుకున్న రైతులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కొత్త వెంకటశివరావు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం కాకుమాను మండలంలోని కొమ్మూరు, పెద్దివారిపాలెం, గార్లపాడు గ్రామాలలో పొగాకు మండెల వద్ద రైతులతో నాయకులు దొప్పలపూడి రమేష్ బాబు, కన్నెగంటి చంద్రావు, నల్లమోతు రాజేంద్ర, జంపని రామారావు, ముద్దన వెంకటేశ్వర్లు, పోపూరి సుధీర్ లతో కలిసి మాట్లాడారు. ప్రభుత్వం అన్ని మండల కేంద్రాలలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం, ఏర్పాటుచేసిన కేంద్రాలలో నెమ్మదిగా కొనుగోలు జరపటం వల్ల రైతుల వద్ద పొగాకు పెద్ద మొత్తంలో నిల్వ ఉందన్నారు. ఎకరాకు లక్షన్నర రూపాయలు పెట్టుబడి పెట్టారని, ప్రస్తుత వారి పరిస్థితి అగమ్య గోచరంగా ఉందని, ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితులు వస్తున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారని తెలిపారు. పెదనందిపాడు మండలంలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిన ఇంతవరకు అమలు చేయలేదన్నారు. పెదనందిపాడు, కాకుమాను మండలాలలో ప్రతి ఒక్క రైతు వద్ద ఉన్న పొగాకు చివరి కేజీ వరకు కొనుగోలు చేయాలని కోరారు.

24న తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా

జయప్రదం చేయాలని కౌలు రైతు సంఘం నాయకుల ప్రచారం

ప్రజాశక్తి -మేడికొండూరు

సాగు చేస్తున్న కౌలు రైతులకు భూయజమానితో సంబంధం లేకుండా గుర్తింపు కార్డులు ఇవ్వాలని కౌలు రైతు సంఘం నాయకులు బొట్ల రామకృష్ణ డిమాండ్ చేశారు. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని ఈనెల 24 వ తారీకు మేడికొండూరు తాసిల్దార్ కార్యాలయం వద్ద జరగనున్న ధర్నాలో కౌలు రైతులు పాల్గొనాలని రైతు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ప్రచారం నిర్వహించారు. మండలంలోని గ్రామాలలో ఉన్న కౌలు రైతులందరూ ఈ ధర్నాలో పాల్గొని జయప్రదం చేయాలని రామకృష్ణ కోరారు.

మెగా జాబ్ మేళాకు స్పందన

కంపెనీల్లో ఉద్యోగాలకు 378 మంది ఎంపిక

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక మాస్టర్ మైండ్స్ కళాశాలలో నైపుణ్య కార్పొరేషన్ అధికారులు నిర్వహించిన మెగా జాబ్ మేళాకు అనూహ్య స్పందన వచ్చింది. నిరుద్యోగ యువతి, యువకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఈ జాబ్ మేళాను ప్రారంభించి, వారితో ముచ్చటించారు. సాయంత్రం వరకు జరిగిన ఈ ఇంటర్వ్యూ లలో 378 మంది ఎంపిక అయ్యారు. వారందరికీ ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆఫర్ లెటర్లు అందజేశారు.ఈ సందర్భముగా మాధవి మాట్లాడుతూ ఎంపిక వారికి అర్హతను బట్టి రూ.10,000 నుంచి రూ.40,000 వేల వరకు జీతాలు చెల్లించటానికి వచ్చిన కంపెనీలు ఆఫర్ లెటర్లు ఇచ్చాయన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత స్కిల్ డెవెలప్మెంట్ కేంద్రాల ఏర్పాటు కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక చొరవ తీసుకున్నారని తెలిపారు. నిరుద్యోగ సమస్య లేకుండా చేయాలనే సంకల్పంతో పనిచేస్తున్నామని, ఈ మెగా జాబ్ మేళా విజయవంతం అవ్వటానికి సహకరించిన వారికి మాధవి ధన్యవాదాలు తెలిపారు. వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్య రహిత సమాజాన్ని నిర్మించాలి : ఎస్పీ కంచి శ్రీనివాసరావు

విద్యార్థుల కు అవగాహన కల్పిస్తున్న పల్నాడు జిల్లా పోలీస్ అధికారులు

ప్రజాశక్తి - నరసరావుపేట

మాదక ద్రవ్య రహిత సమాజ నిర్మాణానికి మనమందరం నడుం బిగించాలని పల్నాడు జిల్లా ఎస్పీ కంచి. శ్రీనివాసరావు అన్నారు. ఎస్పీ ఆదేశాల మేరకు మంగళవారం పల్నాడు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ పరిధులలో మాదకద్రవ్యాలు, గంజాయి వినియోగం వలన జరిగే అనర్థాల గురించి అవగాహన కలిగిస్తూ జిల్లా పోలీస్ శాఖ వారు పాఠశాలల్లో, కాలేజీలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించినారు. ఈ కార్యక్రమం ద్వారా యువతలో డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే హానికర ప్రభావాలపై అవగాహన పెంపొందించడమే ముఖ్య లక్ష్యం అని జిల్లా పోలీస్ అధికారులు తెలిపారు. డ్రగ్స్ వినియోగం వ్యక్తిగత ఆరోగ్యానికి, కుటుంబాలకు, సమాజానికి తీవ్ర నష్టం కలిగిస్తుందని అందువల్ల ప్రతి ఒక్కరూ డ్రగ్స్ నుండి దూరంగా ఉండాలని సూచించారు. ఈ అవగాహన కార్యక్రమంలో విద్యాసంస్థలు, స్వచ్ఛంద సంస్థలను భాగస్వాములను చేసి వారి సేవలను వినియోగించు కుంటామని తెలిపారు. కళాశాలలో విద్యార్థుల ప్రవర్తన, నడవడిక, చదువు తదితర అంశాలపై ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు కూడా అవగాహన కలిగి ఉండాలని ప్రస్తుత సమాజంలో యువత చాలా తేలికగా మాదక ద్రవ్యాలకు అలవాటు పడుతున్నారని తెలిపారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పిల్లలపై శ్రద్ధ వహించి ఆరోగ్యకరమైన, సమర్ధవంతమైన పౌర సమాజాన్ని నిర్మించడానికి నడుం బిగించాలని పోలీసు అధికారులు విద్యార్థులకు సూచించారు. మీ పరిసరాలలో గంజాయి, మాదక ద్రవ్యాలను ఎవరైనా వినియోగించిన లేదా విక్రయించిన సదరు సమాచారాన్ని దగ్గరలోని పోలీస్ వారికి గాని, 1972 టోల్ ఫ్రీ నెంబర్ కు తెలియజేయాలని తెలిపారు.

రోడ్లపై వున్న తోపడుబండ్లను వెనక్కు జరిపిస్తున్న సిఐ, సిబ్బంది

ట్రాఫిక్‌కు అంతరాయం కల్గిస్తే ఉపేక్షించేది లేదు

ప్రజాశక్తి - మాచర్ల :

ప్రధాన రహదారిలో ట్రాఫిక్‌కు అంతరాయం కల్గిస్తే ఉపేక్షించేది లేదని పట్టణ సిఐ ప్రభాకర్ హెచ్చరించారు. మంగళవారం పట్టణంలోని మెయిన్ రోడ్డులో తరుచూ ట్రాఫిక్ అంతరాయం కల్గుతున్న ప్రాంతాలను సిఐ ప్రభాకర్ ఏఎస్ఐ ప్రభుదాసు సిబ్బందితో కలసి పరిశీలించారు. ఆటోలు, తోపుడు బండ్లు రోడ్డుపైనే ఇరువైపులా నిలుపుదల చేయటం వంటి వాటిని గమనించి వారిని హెచ్చరించారు. రోడ్డు మార్జిన్ వెనుక స్థలాల్లో తోపుడు బండ్లు పెట్టుకో వాలని, ఆటోలు రోడ్లపై ఎక్కువ సమయం నిలుపదల చేయకూడదని సూచించారు. ద్విచక్ర వాహనదారులు రోడ్డుపై పార్కింగ్ చేస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా పట్టణ ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు.

ఇంటింటికీ టిడిపిలో పాల్గొన్న జూలకంటి గౌతవమ్‌రెడ్డి, అక్కిరెడ్డి

కొత్తపల్లిలో ఇంటింటికీ టిడిపి

ప్రజాశక్తి - విజయపురిసౌత్

మాచర్ల మండలం కొత్తపల్లిలో మంగళవారం మాచర్ల ఎమ్మెల్యే ఆదేశాల మేరకు జూలకంటి బ్రహ్మారెడ్డి తనయుడు జూలకంటి గౌతమ్ రెడ్డి, టీడీపీ యువ నాయకుడు జూలకంటి అక్కిరెడ్డి 'సుపరిపాలనలో తొలి అడుగు'లో భాగంగా ఇంటింటికీ తెలుగుదేశం పార్టీ కార్యక్రమాన్ని నిర్వహించారు. జూలకంటి గౌతమ్ రెడ్డి, జూలకంటి అక్కిరెడ్డిలు ఇంటింటికీ తిరిగి ప్రజలను కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జూలకంటి చిరంజీవి రెడ్డి, హనిమి రెడ్డి, నేరేటి వీరాస్వామి యాదవ్,గుండెబోయిన శ్రీను, కొండారెడ్డి, నాగేశ్వరరావు, జయరాజు, మూర్తి, శంకరా రెడ్డి, మోహన్ రెడ్డి, వెంకటేష్, రాంబాబు, లూర్దు, వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

నటరాజ నందులను సన్మానిస్తున్న దృశ్యం

నటరాజనందులకు ఘన సన్మానం

ప్రజాశక్తి-సత్తెనపల్లి:

సత్తెనపల్లి ప్రాంత పౌరాణిక కళాకారులు, వివిధ రంగాలలో ప్రతిభ కనబరిచిన నటరాజ నందులకు ఉషోదయ కళాపరిషత్ ఆధ్వర్యంలో సత్తెనపల్లిలో సోమవారం రాత్రి ఘన సన్మానం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభా కార్యక్రమానికి పరిషత్ అధ్యక్షులు, ప్రముఖ న్యాయవాది పిన్నమనేని పాములయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పాములయ్య మాట్లాడుతూ సత్తెనపల్లి ప్రాంతం మొక్కపాడు మాజీ సర్పంచి కలేకూర బ్రహ్మం ఆయన కోలాట విద్వాంసులుగా ఉభయ తెలుగు రాష్ట్రాలలో ఆయన ఆధ్వర్యంలో అనేక కోలాట సమాజాలను ఏర్పాటు చేశారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాకారుడు శ్రీనివాసరావు, నంది అవార్డు గ్రహీత బత్తినేని లక్ష్మయ్య, ప్రముఖ సాహితీవేత్త సరికొండ రమాదేవి, పి ఆంజనేయులు, రంగారెడ్డి, కాటు మాల నాగేశ్వరరావు, చంద్ర పాల్గొన్నారు.

సిఎం, లోకేష్‌పై అంబటి వ్యాఖ్యలకు ఖండన

మాట్లాడుతున్న కూటమి నాయకులు

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

ఇష్టంవచ్చినట్లు మాట్లాడితే తాట తీస్తామని మాజీ మంత్రి అంబటి రాంబాబును కూటమి నాయకులు హెచ్చరించారు. సత్తెనపల్లిలో అంబటి రాంబాబు చంద్రబాబు లోకేష్‌పై చేసిన వ్యాఖ్యలను కూటమి నాయకులు తీవ్రంగా ఖండించారు. రఘురాం నగర్ ప్రజావేదికలో టిడిపి నాయకులు మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జనసేన నాయకులు తవిటి భావన్నారాయణ మాట్లాడుతూ నువ్వు నియోజకవర్గంలో చేసిన దోపిడీని ప్రజల ముందు ఉంచుతాం, న్యాయస్థానాల్లో నిరూపిస్తాం, కచ్చితంగా శిక్ష పడేవిధంగా చేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వ భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకుని గెస్ట్ హౌస్ నిర్మించుకున్నది నువ్వు కాదా అంబటి అని ప్రశ్నించారు. బిజెపి నాయకులు కట్టా శంకరావు మాట్లాడుతూ పదవులను రేటు కట్టి అమ్ముకున్ననీకు చంద్రబాబును విమర్శించే స్థాయి నీకు లేదని అన్నారు. టిడిపి నాయకులు కంబాల వెంకటేశ్వరరావు మాట్లాడు వావిలాల గోపాల కృష్ణయ్య పార్కును టిడిపి అభివృద్ధి చేస్తే వావిలాల పార్కులో డాన్సులు వేయించి చెడ్డ పేరు తెచ్చి మరల సిగ్గులేకుండా ఒబటి మాట్లాడుతున్నాడని అన్నారు. అభివృద్ధి ప్రదాత కన్నా లక్ష్మీనారాయణను విమర్శించే నైతిక హక్కు అంబటికి లేదన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ టిడిపి అధ్యక్షురాలు తోట అంబిక టిడిపి నాయకులు కోమటినేని శ్రీనివాసరావు యెలినేడి రామస్వామి భీమనేని వందనాదేవి తదితరులు పాల్గొన్నారు.

గ్లైసల్ బీటీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

మాట్లాడుతున్న వ్యవసాయాధికారి సుబ్బారెడ్డి

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

గ్లైసెల్ బీటి పత్తి విత్తనాలు విక్రయించే వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకుంటామని సత్తెనపల్లి మండల వ్యవసాయ అధికారి బి.సుబ్బారెడ్డి హెచ్చరించారు. మండలంలోని రెంటపాళ్ళ, గోగులపాడు గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో సుబ్బారెడ్డి మాట్లాడుతూ పునర్వ్యవస్థీకరింపబడిన వాతావరణ ఆధారిత పంటల బీమా పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. బి జీ 3 ప్రత్తి విత్తనాలు సాగు చేయటం వలన భూమికి హానికరం అన్నారు. అటువంటి విత్తనాలు అమ్మకాలు జరిపే వ్యక్తులు ఎవరైనా గ్రామాలలో సంచరించిన వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. మిరప సాగు చేసే రైతులు షేడ్ నెట్‌లలో నారు పెంచుకోవాలని ఇలా పెంచుకోవటం వలన ఆరోగ్యవంతమైన మిరప నారు మరియు తెగుళ్ళ, పురుగుల తాకిడి తగ్గించవచ్చునని ఆరోగ్యవంతమైన పంటను సాగు చేయవచ్చునని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో రెంటపాళ్ల గ్రామ పంచాయతీ సెక్రటరీ ఆంజనేయులు, ఏఇవో జానీ భాషా, విఏఏ ప్రశాంత్, మాజీ యార్డు చైర్మన్ మక్కపాటి రామచంద్ర పాల్గొన్నారు.

దమ్మాలపాడులో పొలం పిలుస్తోంది...

ప్రజాశక్తి-ముప్పాళ్ల

మండలంలోని దమ్మాలపాడు గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ విస్తరణాధికారి బి.వి.నారాయణ పాల్గొని రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కౌలు రైతులందరూ గ్రామంలోని రైతు సేవా కేంద్రాల ద్వారా భూ యజమానులు అంగీకారంతో పంట సాగు హక్కు పత్రాలు పొందాలన్నారు. ఈ సందర్భంగా రైతులకు పంటల భీమా చెల్లించుట గురించి తేలియజేసి పత్తి పంట భీమా గడువు ఈ నెల 31వ తేది వరకు పొడిగించారని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పశు వైద్యురాలు డాక్టర్ శిరీష మాట్లాడుతూ రైతులు తమ పశువులకు టీకాలు వేయించు కోవాలని, పశువుల మేతకు అనువైన విత్తన రకాలు,పశు వులకు వచ్చే వ్యాధుల గురించి తెలిపారు. పాడి రైతులందరూ పశువులకు భీమా చేయించుకోవలసినదిగా సూచించారు.ఈ కార్యక్రమంలో విహెచ్ఏ నరేష్ మరియు గ్రామ రైతులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

వరికపూడిశెల సాధనకు పార్టీలకతీతంగా కృషి చేయాలి

మాట్లాడుతున్న రూబెన్

ప్రజాశక్తి - మాచర్ల

పార్టీలను పక్కన పెట్టి సమిష్టిగా అందరూ కృషి చేస్తే వరికపూడిశెల సాధించు కోవచ్చని ఆమ్ ఆద్మీ పార్టీ పల్నాడు జిల్లా కార్యదర్శి పులిమెల రూబెన్ అన్నారు. మంగళ వారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పల్నాటి ప్రజలకు నీరివ్వాల్సిన అవసరాన్ని నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ నిర్మాణ సమయంలోనే 60 సంవత్సరాల క్రితం నాడు ఏర్పాటు చేసిన కోస్లా కమిటీ తన నివేదికలో గుర్తించిందన్నారు. 80,900 కోట్ల రూపాయలు గోదావరి- బనకచర్లకు కేటాయించడానికి సిద్దపడ్డ ప్రభుత్వానికి ఫారెస్ట్ వాళ్లకు చెల్లించే 14 కోట్లు చెల్లించడం పెద్ద కష్టమా? వెల్దుర్తి మండలం గంగలకుంట వద్ద నిర్మించిన ఎత్తిపోతల పథకం ఆటకెక్కి ఎన్నో ఏండ్లు అయ్యిందన్నారు. అది తిరిగి ప్రారంభిస్తే వెల్దుర్తి మండలంలో చాలావరకు నీటి అవసరం తీరినట్లవుతుంది. చిత్తశుద్ధి వుంటే వరికపూడి నిర్మాణం వెంటనే చేపట్టి వెల్దుర్తి, మాచర్ల, దుర్గి, బొల్లాపల్లి, పుల్లలచెరువు మొదలగు మండలాల ప్రజలకు సాగు, త్రాగు నీరిచ్చి ఆదుకోవాలని పల్నాటి ప్రజల పక్షాన మా పార్టీ డిమాండ్ చేస్తున్నామని రూబెన్ తెలిపారు.

అజో స్పైరిల్లంను రైతులకు అందజేస్తున్న డిడిఏ శివకుమారి

రసాయనిక ఎరువుల వినియోగం తగ్గించాలి

ప్రజాశక్తి-ఈపూరు

పంటల సాగులో రైతులు రసాయనిక ఎరువుల వినియోగాన్ని తగ్గించాలని డిఆర్సి డిడిఏ శివకుమారి అన్నారు. మండలంలోని కొచ్చర్ల, ఉప్పరపాలెం గ్రామాలలో మంగళవారం రైతు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు రసాయన ఎరువులకు ప్రత్యామ్నాయంగా జీవన ఎరువులు పిఎస్‌బి, అజో స్పైరిల్లం, సూడోమోనాస్, పచ్చిరొట్ట విత్తనాలు ను ఉపయోగించి భూమి సారాన్ని పరిరక్షించుకోవాలని సూచించారు. ఏవో ఆర్.రామారావు మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్ కౌలు రైతు కార్డులు పంట నమోదుపై రైతులకు పలు సూచనలు చేశారు. అనంతరం అజో స్పైరిల్లంను రైతులకు డిడిఏ శివకుమారి పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏవో అరుణ, వ్యవసాయ విస్తరణ అధికారులు సునీత, కె.కిషోర్ కుమార్, ఈపూరు సొసైటీ సభ్యులు అయినాల కోటేశ్వరరావు, రైతు గోనుగుంట్ల శరభయ్య, వ్యవసాయ శాఖ సహాయకులు పాల్గొన్నారు.

దాశరథి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

సామాజిక ఉద్యమాలకు ఆధ్యుడు దాశరథి

ప్రజాశక్తి - పెదకూరపాడు

తన రచనల ద్వారా సామాజిక ఉద్యమాలకు ఆధ్యుడుగా ఉన్న కవి, రచయిత దాశరథి అని ప్రజా కవి, పిడిఎఫ్ కన్వీనర్ దర్శి శేషారావు అన్నారు. మంగళవారం పెదకూరపాడులోని కచేరి సెంటర్లో దాశరథి జయంతి వేడుకలు పెదకూరపాడు అభివృద్ధి వేదిక (పిడిఎఫ్) ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. మాజీ యార్డ్ చైర్మన్ బెల్లంకొండ రాంగోపాల్రావు మాట్లాడుతూ తెలంగాణ విముక్తి కోసం తన రచనల ద్వారా ప్రజలను చైతన్య పరిచారన్నారు. రిటైర్డ్ హెడ్ మాస్టర్ వీరయ్య, వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నిజాం పాలకుల చేతిలో స్వేచ్ఛ, స్వాతంత్రాలు కోల్పోయిన ప్రజలకు తన రచనల ద్వారా సమాజాన్ని జాగఅతం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.మస్తాన్ రావు, కె.అప్పారావు, పి.శీను, షేక్ సైదా, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-చిలకలూరిపేట

అగ్నిధార, రుద్రవీణ వంటి ప్రముఖ అభ్యుదయ కావ్యాలు రచించిన గొ ప్పకవి దాశరథి అని ప్రముఖ సాహి తీ విమర్శకులు డా.పీవీ సుబ్బారా వు అన్నారు. స్థానిక శాఖా గ్రంథాల యంలో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యం లో మంగళవారం జరిగిన దాశరథి శత జయంతి ముగింపు కార్యక్ర మంలో ఆయన పాల్గని మాట్లాడా రు. "ఓ నిజాం పిశాచమా", "మా నిజాం తరతరాల బూజు" అని ధై ర్యంగా నిజాంను ఎదిరించి, నిరసిం చి జైలుకు వెళ్లిన ప్రజాకవి దాశరథి అని ఆయన కొనియాడారు.

లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : కమిషనర్ అలీం బాషా

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి - తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి లోని లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కమిషనర్ అలీం బాషా సూచించారు. రానున్న రెండు మూడు రోజుల్లో జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ముందస్తు చర్యల్లో భాగంగా నగర పాలక సంస్థ ప్రత్యేక కాల్ సెంటర్ నెంబర్లు (08645-295193, 70939 12653) ను ఏర్పాటు చేసినట్లు మంగళవారం తెలిపారు. భారీ వర్షాలకు ముంపుకు గురయ్యే ప్రాంత ప్రజలు కాల్ సెంటర్లకు ముందస్తు సమాచారం అందజేస్తే తగు పరిష్కారాలు చేపడతామని తెలిపారు. ప్రస్తుత వర్షాకాలంలో నీరు కలుషితం అయ్యే ప్రమాదం ఉందని, ప్రతి ఒక్కరూ కాచి వడపోసిన నీటిని తాగాలన్నారు. సీజనల్ వ్యాధులకు సంబంధించి లక్షణాలు కనిపిస్తే సమీపంలోని ఆరోగ్య కేంద్రాల్లో సంప్రదించాలన్నారు. మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ తదితర సీజనల్ వ్యాధులకు సంబంధించి మందులు, పరీక్షలు, ఆరోగ్య కేంద్రాల్లో అందుబాటులో ఉన్నాయని, కావున ప్రజలు వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ అలీం బాషా కోరారు.

బంగారు కుటుంబాలు చేయటమే పి4 ఉద్దేశం

ప్రజాశక్తి - చేబ్రోలు

మాట్లాడుతున్న అధికారులు

మండల కేంద్రమైన చేబ్రోలులో మంగళవారం ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపట్టిన పి4 కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి టి.ఊహారాణి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్య ప్రణాళిక అధికారి పి.శేషశ్రీ పాల్గొని పి4 కార్యక్రమం గురించి ప్రజలకు వివరించారు. ఆదాయం, ఆరోగ్యం, నైపుణ్యం పరంగా వెనుకబడి అవకాశాలు పొందలేక ఆర్థికంగా వెనుకబడిన 1088 కుటుంబాలను, 40 మంది మార్గదర్శకులను ఇప్పటి వరకు గుర్తించినట్లు తెలిపారు. కార్యక్రమంలో తహాశీల్దార్ కె.శ్రీనివాస్ శర్మ, ఎంపీడీవో టి.ఊహారాణి, ఏఓ ఉమాదేవి, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ పి.శ్రీనివాసరావు, ఏపీఎం శ్రీలక్ష్మి , ఎంసిఓ ప్రసాద్, స్వర్ణాంధ్ర 2047 విజన్ సిబ్బంది. ఎఎస్ఓ ధర్మారావు, పంచాయతీ కార్యదర్శి కె.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయండి : సిఐటియు

ప్రజాశక్తి - పొన్నూరు

ఈనెల 23, 24 తేదీల్లో జరిగే భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలని సిఐటియు పొన్నూరు మండల కార్యదర్శి నిమ్మకూరు రమేష్ బాబు పిలుపు నిచ్చారు. మాచవరం గ్రామంలో భవన నిర్మాణ కార్మికులతో ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ సంక్షేమ బోర్డు పనిచేయకపోవడం వల్ల కార్మికులకు జరుగుతున్న నష్టాన్ని చర్చించి భవిష్యత్ ప్రణాళికను ఈ మహాసభల్లో చర్చించనున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం రాజధాని నిర్మాణాన్ని పటిష్టాత్మకంగా తీసుకున్నప్పటికీ స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించకపోవడం స్థానిక ప్రజలను అవమానించడమేనని అన్నారు. రెండు రోజులు పాటు జరిగే రాష్ట్ర మహాసభల్లో భవన నిర్మాణ కార్మికుల సమస్యల పైన, సంక్షేమ పథకాలు, స్థానికులకు ఉపాధి తదితర అంశాల మీద చర్చించి భవిష్యత్ ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కె.వాసు, లక్ష్మయ్య, నవీన్, పవన్ కుమార్, మహబూబ్ సుభాని. రాజు. ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు.

పని భారాన్ని తగ్గించాలని అంగన్‌వాడీల వినతి

ప్రజాశక్తి - మంగళగిరి

అంగనవాడీలపై పని భారాన్ని తగ్గించాలని కోరుతూ మంగళవారం సిడిపిఓకు యూనియన్ నాయకులు కలిసి వినతి పత్రం అందజేశారు. వేతనాలు పెంచాలని తదితర డిమాండ్లను పరిష్కారం కోసం రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ ప్రాజెక్ట్ కార్యదర్శి కె.హేమలత, గౌరవాధ్యక్షులు వేములదుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

ఐటీ, ఇతర కంపెనీలు మంగళగిరికి వచ్చేందుకు ఆసక్తి

నియోజకవర్గ అభివృద్ధిపై మంత్రి నారా లోకేష్ సమీక్ష సమావేశం

ప్రజాశక్తి - మంగళగిరి

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి లోకేష్

ఐటీ, ఇతర కంపెనీలు మంగళగిరికి వచ్చేందుకు ఆసక్తి చూపిస్తున్నాయని, భవిష్యత్‌లో 50వేల మంది పనిచేసేందుకు అవకాశం ఉందని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మంగళగిరి నియోజకవర్గ వ్యాప్తంగా చేపట్టిన పలు అభివఅద్ధి పనుల పురోగతిపై ఉండవల్లి నివాసంలో అధికారులతో మంగళవారం మంత్రి సమీక్షించారు. వివిధ పనుల పురోగతిని అధికారులు పవర్ పాయింట్ ప్రజెంజేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ మంగళగిరికి ఐటీ, నాన్ ఐటీ కంపెనీలు వచ్చేందుకు ఆసక్తి చూపిస్తున్నాయని, ఇందుకు అవసరమైన మౌలిక వసతుల కల్పనపై అధికారులు దృష్టిసారించాలన్నారు.

నియోజకవర్గ వ్యాప్తంగా 10వేల టిడ్కో ఇళ్ల నిర్మాణం!

ప్రజలు నివసించేందుకు అనుకూలంగా వివిధ ప్రాంతాల్లో నియోజకవర్గ వ్యాప్తంగా 10వేల టిడ్కో ఇళ్లను నిర్మించాల్సిన అవసరం ఉంది. ఇందుకు అవసరమైన స్థల సేకరణపై అధికారులు దృష్టి సారించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. నియోజకవర్గంలో అందు బాటులో ఉన్న భూముల వివరాలను ఈ సందర్భంగా అధికారులు మంత్రికి వివరించారు. సమావేశంలో గుంటూరు జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, జాయింట్ కలెక్టర్ ఎ.భార్గవ్‌తేజ, తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సిన్హా, దేవాదాయ శాఖ కమిషనర్ కె.రామచంద్ర మోహన్, జిల్లా పరిషత్ సీఈవో జ్యోతిబసు తదితరులు పాల్గొన్నారు.

పంట కాలువలకు పూర్తిస్థాయిలో సాగునీరు నిలుపుదల

ప్రజాశక్తి - దుగ్గిరాల

కట్టేసి ఉన్న దుగ్గిరాల లాకులు

ఇటీవల కురుస్తున్న వర్షాలకు చేలలు నీరు బయటకు పంపించే క్రమంలో భాగంగా జలవనరు శాఖ అధికారులు కాలువలకు విడుదల చేస్తున్న సాగునీటిని పూర్తిస్థాయిలో నిలుపుదల చేశారు. ఈ పరిసర ప్రాంతంలో ఇంకా వర్షాలు కురవకపోతే దాదాపు వారం రోజుల వరకు సాగునీరు అవసరం ఉండదని డెల్టా చివరి భూములకు అవసరమైతే రైతుల కోరిక మీదట సాగునీరు విడుదల చేస్తారని దుగ్గిరాల డిఈ ఆర్.శ్రీనివాసరావు మంగళవారం తెలిపారు. ప్రస్తుతం మండలంలోని అన్ని గ్రామాల పరిధిలోని పంట పొలాలు వర్షపు నీటి ముంపునకు గుర్యాయి. ఇంకా వర్షాలు కొనసాగినట్లయితే డెల్టా రైతులు పూర్తిస్థాయిలో నష్టపోయే ప్రమాదం ఉంది. ఇక వర్షాలు కురవకపోతే చేలలో నీరు బయటకు వెళ్ళటానికి మూడు నుండి నాలుగు రోజులు పడుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

ఎఎస్ఎన్ ఫార్మసీ కళాశాలలో వరల్డ్ బ్రెయిన్ డే

ప్రజాశక్తి - తెనాలి

బ్రెయిన్ ప్రాధాన్యత వివరిస్తున్న విద్యార్థిని

వరల్డ్ బ్రెయిన్ డే సందర్భంగా ఇండియన్ ఫార్మాస్యూటికల్ అసోసియేషన్ (ఐపిఎ) ముంబయి, ఐపిఎఎస్ఎఫ్ ఎ ఎస్ ఎన్ చాప్టర్ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక బుర్రిపాలెం రోడ్డులోని ఎఎస్ఎన్ ఫార్మసీ కళాశాలలో ఒక ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వెంకట రమణ మాట్లాడుతూ పోలీస్ శాఖ వారు హెల్మెట్ ధరించడంపై మెదడు రక్షణకు సంబంధించిన అవగాహన కల్పిస్తున్నారని, ఫార్మా డి విద్యార్థిని కె.కీర్తి బ్రెయిన్ యొక్క ప్రాముఖ్యతపై మాట్లాడుతూ మానవ శరీరంలో అత్యంత క్లిష్టమైన, అద్భుతమైన శక్తివంతమైన అవయవం మెదడని, ఇది మన ఆలోచనలు, జ్ఞాపకశక్తి, భావోద్వేగాలు, నడక, మాట్లాడటం, పని చేయడం మొదలైన వాటన్నింటినీ నియంత్రిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఐపిఎ ఎస్ఎఫ్ఎఎస్ఎన్ చాప్టర్ మెంటార్ పి. భార్గవి, చాప్టర్ సభ్యులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం

ప్రజాశక్తి - ఫిరంగిపురం

మండలంలోని నుదురుపాడు, రేపూడి గ్రామాలలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న గుంటూరు సబ్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం.మోహన్‌రావు మాట్లాడుతూ ప్రత్తిలో సమగ్ర సస్యరక్షణ ద్వారా గులాబీ రంగు కాయ తులసి పురుగును నివారించుకోవచ్చునని తెలిపారు. పైరు 45 నుంచి 50 రోజుల వ్యవధిలో నాలుగు నుండి ఆరు లింగాకర్షకు బుట్టలు పెట్టుకొని గులాబీ రంగు ఉధృతిని అంచనా వేసుకోవాలని తెలిపారు. పొగాకు లద్దె పురుగు నివారణకు అక్కడక్కడా ఆముదం విత్తనాలు వేసుకోవాలని సూచించారు. యూరియా వాడకాన్ని బాగా తగ్గించాలని దానికి బదులుగా పైరు ముందు పచ్చి రొట్టె ఎరువులను సాగు చేయాలని తెలిపారు. కార్యక్రమంలో ఫిరంగిపురం వ్యవసాయ అధికారి జె.వాసంతి, వ్యవసాయ విస్తరణ అధికారి షేక్ సుభాని, గ్రామ వ్యవసాయ సహాయకులు సాంబశివరావు, నాగేశ్వరావు, రైతులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - చేబ్రోలు

మండలంలోని నారాకోడూరు, వేజెండ్ల రైతు సేవా కేంద్రాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి పి.ప్రియదర్శిని మాట్లాడుతూ కౌలు రైతు కార్డుల ప్రాముఖ్యత, ఈ- పంట నమోదు గురించి రైతులకు పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. రైతులకు పచ్చిరొట్ట ఎరువుల, ప్రకృతి వ్యవసాయం ప్రాముఖ్యత పై రైతులకు అవగాహన కల్పించారు. ద్రవ జీవామఅతం ఒక సహజ ఎరువు దీనికి అవసరమైన ముడి పదార్థాలు, తయారీ విధానంను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

నీటిని బయటికి పంపించండి

ప్రజాశక్తి - దుగ్గిరాల

ఎద పద్ధతి ద్వారా విత్తనాలు చల్లిన పొలాలలో నీటిని వెంటనే బయటకు పంపించే మార్గం చూడాలని, మొలకెత్తిన చేలలు నీటిని బయటకు పంపించడంతో పాటు ఎకరాకు 20 కేజీల యూరియా 10 కేజీల పొటాష్ కలిపీ చల్లాలని మండల వ్యవసాయ అధికారి ఆర్.విజయబాబు రైతులకు సలహా ఇచ్చారు. మండలంలోని శృంగారపురం గ్రామంలో మంగళవారం జరిగిన పొలం పిలుస్తుంది కార్యక్రమంలో ఆయన రైతులకు సలహాలు ఇచ్చారు. ఇటీవల కురుస్తున్న వర్షాలలో మండల పరిధిలోని చేలు నీటి మునిగిన దఅశ ఆయన ఈ సలహాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏడీఏకే రాజకుమారి వెటర్నరీ ఏడి అపర్ణ వెటర్నరీ డాక్టర్ సతీష్, వీఎ ప్రజ్ఞ వ్యవసాయ సిబ్బంది సుధీర్, మంజుల, సౌమిత్రి తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్ పంపిణీ చేస్తున్న దృశ్యం

మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ

ప్రజాశక్తి - మంగళగిరి

మంత్రి నారా లోకేష్ ఆర్థిక సహకారంతో నిర్వహిస్తున్న స్త్రీశక్తి కార్యక్రమం ద్వారా మంగళగిరి పట్టణం, రూరల్ మండలంలో కుట్టు మిషన్ శిక్షణ పూర్తి చేసుకున్న 30 మంది మహిళలకు మంగళవారం ఉచితంగా కుట్టుమిషన్లు, సర్టిఫికేట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి ఆకుల జయసత్య, పట్టణ టిడిపి ఉపాధ్యక్షురాలు వాసా పద్మ, నియోజకవర్గం తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి మంచికలపుడి వైష్ణవి, రాష్ట్ర తెలుగు మహిళా కార్యదర్శి వింజమూరి ఆశాబాల, మంగళగిరి మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు గడ్డిపాటి అపర్ణ, మండల తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి అప్పల శాంతి, శివాలయం ట్రస్ట్ బోర్డ్ సభ్యులు లావణ్య, మంగళగిరి మార్కెట్ కమిటీ సభ్యులు భైరబోయిన పద్మ, నైనాల లావణ్య, నక్కా రాజేశ్వరి, అంగన్వాడి కమిటీ కార్యదర్శి గడ్డిపాటి తులసి, విజయలక్ష్మి, ట్రైనర్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

దీక్షల్లో పాల్గొన్న కార్మికులు

231వ రోజుకు చేరిన దీక్షలు

ప్రజాశక్తి - తాడేపల్లి

చట్ట ప్రకారం తమకు రావాల్సిన బకాయిల కోసం ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు తమకు రావాల్సిన బకాయిల కోసం చేస్తున్న దీక్షలు మంగళవారం నాటికి 231వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలను టి.దుర్గాభవాని ప్రారంభించారు. దీక్షలో సారమ్మ, శారద, హిమాంబి, లక్ష్మి, రమణ, కూర్చున్నారు. కార్యక్రమంలో ఆరిఫ్, పిచ్చయ్య, సుభాని, గురవయ్య, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ వి.సుందరాచారి

రీజనల్ హెల్త్ సెంటర్ సేవలను ఉపయోగించుకోవాలి

ప్రజాశక్తి - తాడికొండ

స్థానిక రీజినల్ హెల్త్ సెంటర్‌లో అందిస్తున్న వైద్య సేవలను తాడికొండ పరిసర గ్రామ ప్రజలు ఉపయోగించుకోవాలని గుంటూరు వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి.సుందరాచారి అన్నారు. మంగళవారం తాడికొండలోని రీజనల్ హెల్త్ సెంటర్‌ను సందర్శించి రోగులకు నరాల సంబంధిత పరీక్షలు నిర్వహించారు. సుమారు వందమందికి పైగా పరీక్షలు నిర్వహించి మందులు అందించారు. అనంతరం అయన మాట్లాడుతూ వారంలో ఒకరోజు రోగులకు అందు బాటులో ఉండి వైద్యసేవలు అందిస్తానని తెలిపారు. కార్యక్ర మంలో డాక్టర్ డి.కృష్ణమూర్తి నాయక్, డాక్టర్ నళినీదేవి, డాక్టర్ శివగోపాల్, విద్యార్థులు, హౌస్ సర్జన్లు, సిబ్బంది పాల్గొన్నారు.

'సైన్స్, చరిత్ర మారవు'పై రేపు సదస్సు

హాజరుకానున్న దేవరాజు మహారాజు

ప్రజాశక్తి - విజయవాడ

విజయవాడ మాకినేని బసవ పున్నయ్య విజ్ఞాన కేంద్రం (ఎంబివికె) ఆడిటోరియంలో "పాఠ్యాంశాలు మార్చుకున్నంత మాత్రాన సైన్స్, చరిత్ర మారవు" అన్న అంశంపై ఈనెల 24వ తేదీ సాయంత్రం 6 గంటలకు సదస్సు నిర్వహించనున్నట్లు ఎంబివికె కన్వీనర్ పిన్నమనేని మురళీకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సదస్సులో ప్రముఖ జీవ శాస్త్రవేత్త, ప్రొఫెసర్, కవి, విమర్శకులు, కవిరాజు త్రిపురనేని రామస్వామి తొలి జాతీయ పురస్కారం గ్రహీత డాక్టర్ దేవరాజు మహరాజు ప్రధానోపన్యాసకులుగా పాల్గొంటారని తెలిపారు. అతిధులుగా యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు, ప్రముఖ విద్యావేత్త ఎస్.ఆర్.పరిమి, లయోలా కళాశాల చరిత్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ బండి కళ్యాణి పాల్గొంటారని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్కూల్ స్థాయిలో చరిత్ర, సైన్స్ పాఠ్య పుస్తకాల్లో చేసిన మార్పులు అశాస్త్రీయతతో కూడుకున్నాయని, దీంతోపాటు పాల కులు చరిత్రను తప్పుదారి పట్టించే ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు. ఈనేపథ్యంలో ఏర్పాటు చేస్తున్న ఈ సదస్సులో చరిత్ర అధ్యాపకులు, అభ్యుదయవాదులు, సైన్స్ ప్రేమికులు, విద్యార్థులు, ఉపాధ్యాయ విద్యార్థి సంఘాల వారు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని మురళీకృష్ణ కోరారు.

అవయవదానంతో నలుగురి జీవితాల్లో కొత్త వెలుగులు

ప్రజాశక్తి- తాడేపల్లి

ఎలవర్తి ఆదిత్య సాయి(ఫైల్ ఫోటో)

బ్రెయిన్ డెడ్ అయిన ఓ యువకుని కుటుంబ సభ్యులు అవయవ దానానికి ముందుకు రావడంతో నలుగురు జీవితాల్లో వెలుగులు నిండాయి. బాపట్ల జిల్లా కొల్లూరుకు చెందిన ఎలవర్తి ఆదిత్య సాయి (22) స్థానికంగా జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాల పాలయ్యాడు. కుటుంబ సభ్యులు వెంటనే ఈనెల 19న మణిపాల్ ఆసుపత్రికి తరలించారు. డాక్టర్లు శస్త్ర చికిత్సలు నిర్వహించారు. ఆరోగ్య పరిస్థితిలో ఏమి మార్పు లేకపోవడంతో ఈ నెల 21వ తేదీ డాక్టర్లు బ్రెయిన్ డెడ్‌గా నిర్ధారించారు. కుటుంబ సభ్యులు అంగీకారంతో జీవన్‌దాన్ చైర్మన్ కె రాంబాబు, మణిపాల్ హాస్పిటల్ (క్లస్టర్) హెడ్ డాక్టర్ సుధాకర్ కంటిపూడి ఆధ్వర్యంలో అవయవదానానికి ముందుకొచ్చారు. విజయవాడలోని ఎల్వి ప్రసాద్ కంటి ఆసుపత్రికి కళ్ళు, మణిపాల్ ఆసుపత్రికి కాలేయం, కిడ్నీ, మరో కిడ్నీ విజయవాడలోని క్యాపిటల్ ఆస్పత్రికి అందజేశారు. అవయవదానానికి ముందుకొచ్చి న కుటుంబ సభ్యులకు మణిపాల్ ఆసుపత్రి యాజమాన్యం, తాడేపల్లి తహశీల్దార్ డి సీతారామయ్య అభినందనలు తెలిపారు.

ఉద్యోగాలు పొందిన విద్యార్థులతో కళాశాల సెక్రెటరీ

ఆర్‌విఆర్ జెసి విద్యార్థులకు ఉద్యోగాలు

ప్రజాశక్తి-గుంటూరు

ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజిలో ఇటీవల నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో 44 మంది ఎంబిఎ విద్యార్థులకు రూ.2.5 లక్షల నుండి రూ.10 లక్షల వార్షిక వేతనంతో ఉద్యోగాలు సాధించారని కళాశాల అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డాక్టర్ జగదీష్ కె.మద్దినేని తెలిపారు. ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను మంగళవారం కళాశాల సిబ్బంది అభినందించారు. కళాశాల ఎంబిఎ విద్యార్థులకు బ్యాంకింగ్, ఫైనాన్స్, మార్కెటింగ్, బిజినెస్ మేనేజ్‌మెంట్ కోర్సులకు సాంకేతికతను జోడించి శిక్షణ అందించటం ద్వారా ప్రాంగణ ఎంపికలు సులభతరం అయ్యాయని సెక్రెటరీ గోపాలకృష్ణ, ట్రెజరర్ డాక్టర్ కె.కృష్ణప్రసాద్ అన్నారు. కళాశాలలో ఎంబిఎ కోర్సు అభ్యసించిన వారిలో ఇప్పటి వరకూ 2600 మంది వివిధ కంపెనీల్లో ఉద్యోగాలు సాధించారన్నారు. విద్యార్థులను అభినందించిన వారిలో కళా శాల డైరెక్టర్లు డాక్టర్ కె.రవీంద్ర, డాక్టర్ ఎన్.వి.శ్రీనివాసరావు, ఎంబిఎ విభాగాధిపతి డాక్టర్ టి.శ్రీకృష్ణ, ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ అధికారులు సిహెచ్.శ్రీనివాసరావు, డాక్టర్ కె.సురేష్‌బాబు పాల్గొన్నారు.

రోడ్లు, డ్రెయిన్‌లపై ఆక్రమణలు తొలగించాలి

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగరంలో ప్రధాన రోడ్లవెంబడి డ్రైన్లు, రోడ్ల ఆక్రమణలను తొలగించడంలో రాజీలేదని, వర్షం నీరు, మురుగు పారుదలకు అడ్డుగా ఉన్న ఆక్రమణలను నూరు శాతం తొలగించడానికి వార్డు సచివాలయాల వారీగా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. మంగళవారం నల్లచెరువు మెయిన్‌రోడ్ అన్న క్యాంటీన్ నుండి పీకల వాగు వరకు ఇరువైపులా పర్యటించి, డ్రైన్‌మీద, ముందుకు ఉన్న ఆక్రమణలలను తొలగించాలని పట్టణ ప్రణాళిక అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. కమిషనర్ మాట్లాడుతూ డ్రైన్లపై ఆక్రమణలు పనులకు ఆటంకంగా ఉన్నందున స్వచ్ఛందంగా తొలగించుకోవాలని పలుమార్లు ఆక్రమణదారులకు తెలిపినప్పటికీ తొలగించుకోవడం లేదన్నారు. ప్రధానంగా నల్లచెరువు మెయిన్ రోడ్‌లో మేజర్ అవుట్ ఫాల్ డ్రైన్‌పై ఆక్రమణల వలన పూడిక తీయడం వీలు కాలేదని, ఫలితంగా ప్రస్తుత వర్షాలకు నీరు డ్రైన్లలోకి వెళ్లడానికి వీలు లేక ఇళ్లల్లోకి వచ్చి స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతు న్నారన్నారు. ఆయా ఆక్రమణలను పట్టణ ప్రణాళిక అధికా రులు నూరు శాతం తొలగించాలని, ఆక్రమణల తొలగింపు అనంత రం పూడికతీత చేపట్టాల న్నారు. పర్యటనలో ఎస్ఈ నాగ మల్లేశ్వర రావు, సిటి ప్లానర్ రాంబాబు, డిసిపి సూరజ్ కుమార్, ఏసిపి వెంకటేశ్వరరావు, డిఈఈ వెంకట రమణ, కార్పొరేటర్ నిమ్మల వెంకట రమణ పాల్గొన్నారు.

డ్రైన్లు పరిశీలిస్తున్న కమిషనర్

పి4పై మార్గదర్శులకు అవగాహన కార్యక్రమం

ప్రజాశక్తి-గుంటూరు

మాట్లాడుతున్న కలెక్టర్

రాష్ట్రంలో పేదరిక నిర్మూలన కోసం సమాజంలో ఉన్నత స్థితిలో ఉన్న మొదటి పది శాతం మంది (మార్గదర్శులు) అట్టడుగున ఉన్న 20 శాతం (బంగారు) కుటుంబాలను దత్తత తీసుకొని సహకారం అందించే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రభుత్వం, దాతలు, ప్రజలు భాగస్వామ్యం (పీ4) కార్యక్రమాన్ని ప్రారంభించారని జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి తెలిపారు.మంగళవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ నాగలక్ష్మి, జేసీ ఎ.భార్గవ తేజతో కలసి పి4 కార్యక్రమంపై జిల్లాలోని ప్రవేటు వైద్యసంస్థలు, విద్యాసంస్థల ప్రతిని ధులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ పీ4 కార్యక్రమంలో బంగారు కుటుం బాలకు అవసరమైన స్వల్పకాలిక, దీర్ఘకాలిక సహాయాలను మార్గదర్శులు అందించా లన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం జిల్లాలో ఇప్పటికే 1,00,000 బంగారు కుటుంబాలను గుర్తించటం జరిగిందని, ప్రస్తుతం గ్రామసభల ద్వారా నీడ్ అసెస్మెంట్ సర్వే జరుగుతుందని, అగష్టు నాటికి బంగారు కుటు టంబాలు పూర్తి వివరాలు అందుతా యన్నారు. బంగారు కుటుంబాలను దత్తత తీసు కున్న మార్గదర్శులు వారికి ఆర్థిక సహాయంతో పాటు, మెంటర్‌గా, నైపుణ్యాలపై అవసరమైన సహాయం అందించవచ్చన్నారు. మార్గదర్శులు వారి పరిసర ప్రాంతాల్లోనే వ్యక్తిగతంగా కనీసం ఒక కుటుంబాన్ని, సంస్థలు ఐదు కుటుంబాలను దత్తత తీసుకోవాలన్నారు. బంగారు కుటుంబా లను దత్తత తీసుకోవటానికి గ్రామ, వార్డు సచివాలయంలోగానీ, ఎంపీడీవో, మున్సిపల్ కమిషనర్లు, ప్రత్యేక అధికారులను సంప్రదించ వచ్చన్నారు. పీ4 వెబ్‌సైట్‌లోను మార్గదర్శిగా రిజిస్టర్ అయ్యి బంగారు కుటుం బాలను దత్తత తీసుకోవచ్చన్నారు. జేసీ మాట్లా డుతూ పీ4 కార్యక్రమంలో బంగారు కుటుం బాలను దత్తత తీసుకున్న మార్గదర్శులు అవకాశం ఉన్నంత వరకు సహాయం అందించ వచ్చన్నారు. ప్రతి కుటుంబానికి విద్యా, వైద్యం అతి ముఖ్యమైన అవసరమని అందువలన వైద్యా, విద్యా సంస్థల ప్రతినిధులకు అవగాహ కార్యక్రమం నిర్వహించటం జరుగు తుందన్నారు. సమా వేశంలో పీ4 కార్యక్రమం ముఖ్య ఉద్దేశాన్ని డిప్యూటీ స్టాటికల్ ఆఫీసర్ శౌరిరాజు, పీ4 వెబ్‌సైట్‌లో మార్గదర్శులుగా నమోదు అయ్యే విధానాన్ని డీవీఏపీ గుంటూరు యూనిట్ సభ్యులు మహేష్ పవర్‌పాయింట్ ద్వారా వివరించారు.సమావేశంలో డిఇఓ రేణుకా, డిఎంహెచ్ఓ విజయలక్ష్మి, సీపీఓ శేషశ్రీ, ఇంటర్ ఆర్ఐఓ సునీత పాల్గొన్నారు.

పోలింగ్ బూత్‌కి1200 మంది ఓటర్లు

ప్రజాశక్తి-గుంటూరు

సమావేశంలో మాట్లాడుతున్న డిఆర్ఓ

భారత ఎన్నికల సంఘం గతంలో నిర్వహించిన విధంగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) నిర్వహించి ఓటర్ల జాబితా రూపొందించాలనే ఆలోచనలో ఉన్నట్లు డిఆర్ఓ ఎన్.ఎస్.కె.ఖాజావలి తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లో రాజకీయ పార్టీల ప్రతినిధులుతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ ఎస్ఐఆర్‌పై త్వరలో ఎన్నికల సంఘం నిర్ణయం తీసుకొని మార్గదర్శకాలు జారీ చేసిన వెంటనే రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలియచేస్తామన్నారు. పోలింగ్ బూత్‌లలో 1200 మంది ఓటర్లు ఉండేలా, అదనంగా ఉన్న ఓటర్లను సమీపంలోని పోలింగ్ బూత్‌లలో సర్దుబాటు చేసే ప్రక్రియను ప్రాథమికంగా పూర్తి చేయటం జరిగిందన్నారు. దీనిపై నియోజకవర్గాల వారీగా ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీలతో చర్చించి అమోదం కోసం ఎన్నికల సంఘానికి పంపించటం జరుగుతుందన్నారు. బీఎల్వోల మార్పులు, చేర్పులకు ఇక నుంచి రాష్ట్ర ఎన్నికల సంఘం నుంచి అనుమతి తీసుకోవాల్సి ఉన్నందున జూలై 31 నాటికి బీఎల్వోల వివరాలు అమోదం కోసం ఎన్నికల సంఘానికి పంపించటం జరుగుతుందన్నారు. అదే విధంగా రాజకీయ పార్టీలు నియమించే బూత్ లెవల్ ఏజెంట్ నియ మకానికి ఎన్నికల సంఘం నుంచి అమోదం తీసుకోవాల్సి ఉన్నందున రాజకీయపార్టీల ప్రతినిధులు పోలింగ్ బూత్‌ల వారీగా బీఎల్ఏల వివరాలు అందించాలన్నారు.ఆప్ నాయకులు డాక్టర్ టి.సేవాకుమార్, బిఎస్‌పి నాయకులు సిహెచ్.వాసు, బిజెపి నాయకులు వైవీ సుబ్బారావు, కాంగ్రెస్ నాయకులు బి.సునీల్‌కుమార్, టిడిపి నుండి కె.శివరామయ్య, జనసేన నాయకులు సిహెచ్.త్రినాథ్, ఈఆర్ఓలు, విపత్తుల నిర్వహణ శాఖ జిల్లా ప్రాజెక్టు మేనేజరు లక్ష్మీకుమారి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గంగరాజు, ఆర్డీవో శ్రీనివాసరావు, నగరపాలక సంస్థ అదనపు కమిషనరు చల్లా ఓటులేసు, ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ మల్లేశ్వరి పాల్గొన్నారు.

మెదడు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి

ప్రజాశక్తి-గుంటూరు

మాట్లాడుతున్న డాక్టర్ విజయ

వరల్డ్ బ్రెయిన్‌డేని పురస్కరించుకొని మంగళవారం స్థానిక లలితా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో మెదడు, నరాల జబ్బుల గురించి అవ గాహన కల్పించారు. ఈకార్యక్రమంలో లలితా హాస్పిటల్ న్యూరో సైన్స్ విభాగాధిపతి డాక్టర్ పి.విజయ మాట్లాడుతూ 'వరల్డ్ బ్రెయిన్ డే' ఈ సంవత్సరం నినాదం ' బ్రెయిన్ హెల్త్ ఫర్ అల్ ఏజెస్ ' అని తెలిపారు. గర్భస్థ దశ నుండి చిన్నపిల్లలు, వృద్ధుల వరకూ అన్ని వయస్సులలో మెదడు ఆరోగ్యాన్ని కాపాడుకోవటం ముఖ్యమని డాక్టర్ విజయ అన్నారు.మెదడు సంబంధిత వ్యాధులు పుట్టిన నాటి నుండి వృద్ధాప్యం వరకూ ఎవరినైనా ప్రభావితం చేస్తాయన్నారు. విభిన్న వయస్సులలో మెదడు సంబంధిత వ్యాధులను నివారించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. గర్భధారణకు ముందు ఫోలిక్ యాసిడ్ తీసుకోవడం, పిల్లలకు టీకాలు వేయించడం, యువతకు రోడ్డుప్ర మాదాల నివారణ, చెడువ్యసనాల పట్ల అప్రమత్తత, మధ్య వయస్సు, పెద్ద వయస్సు వారిలో హెల్త్ చెకప్‌లు, రిస్క్ ఫ్యాక్టర్ల కంట్రోల్, వద్దులు అకస్మాత్తుగా పడిపోవడం నివారించటం, సామాజిక పరస్పర చర్యలు ముఖ్యమైనవి అని వివరించారు.డాక్టర్ వీరమ్మ మాట్లాడుతూ టెన్షన్ తలనొప్పి, మైగ్రెయిన్ వంటి తలనొప్పుల రకాల గురించి వివరించారు. మైగ్రెయిన్‌కు వాంతులు, కంటి వెలుతురు/శబ్దాలకు అసహనం వంటి లక్షణాలు ఉంటాయని, ఆరంభంలోనే గుర్తించటం, సరైన మందులు, జీవనశైలి మార్పులు, ఒత్తిడి నియంత్రణ ద్వారా మైగ్రెయిన్‌ను సమర్థవంతంగా నియంత్రించవచ్చని చెప్పారు.డాక్టర్ ఎన్.శ్రీనివాసరావు ట్రామాటిక్ బ్రెయిన్ ఇంజ్యూరీకి గురించి, డాక్టర్ ఉషాకిరణ్ మూర్ఛ వ్యాధి గురించి, డాక్టర్ రేష్మా పార్కిన్సన్ వ్యాధి గురించి, డాక్టర్ ఆజ్మా పెరిఫెరల్ న్యూరోపతి గురించి, డాక్టర్ అజయ్ మతిమరుపు గురించి, డాక్టర్ సృజన డిస్క్ సిండ్రోమ్, డాక్టర్ రత్నాకర్, నర్వ్ సిస్టం గురించి వివరించారు.

మూడు వంతెనల వద్ద డ్రెయిన్ పనులు పూర్తి చేయాలి

ప్రజాశక్తి-గుంటూరు : గుంటూరు నగరంలోని డొంకరోడ్, 3 వంతెనల వద్ద వర్షం నీరు నిలిచి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, రైల్వే శాఖ తక్షణమే పరిష్కార చర్యలు తీసుకోవాలని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర, కమిషనర్ పులి శ్రీనివాసులు, గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మహ్మద్ నసీర్ స్పష్టం చేశారు. మంగళవారం జిఎంసి కమిషనర్ చాంబర్‌లో రైల్వే ఇంజినీర్లు, జిఎంసి ఇంజినీరింగ్, పట్టణ ప్రణాళిక అధికారులతో 3 వంతెనల దగ్గర డ్రైనేజి సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై ప్రత్యేక సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మేయర్, కమిషనర్, ఎమ్మెల్యే మాట్లాడుతూ 3 వంతెనల మార్గంలో రైల్వేశాఖ ట్రాక్ ఎక్స్‌టెన్షన్ నిర్మాణం కోసం చేపట్టిన పనుల్లో భాగంగా డ్రైన్ పూర్తీ స్థాయిలో నిర్మాణం చేయకపోవడం వలన వర్షపు నీరు చిలిచి, వర్షాలు వచ్చినప్పుడు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా రన్నారు. త్వరలో శంకర్ విలాస్ వంతెన పనులు పూర్తిస్థాయిలో చేపడితే గుంటూరు పశ్చిమ, తూర్పు నియోజకవర్గాల అనుసంధాన మార్గంగా 3 వంతెనల మార్గం ఉంటుదన్నారు. కనుక తక్షణం డ్రైన్ డైవర్షన్ పనులు ప్రారంభించాలన్నారు. సమావేశంలో సిటి ప్లానర్ రాంబాబు, ఈఈలు సుందర్రామిరెడ్డి, కోటేశ్వరరావు, రైల్వే ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

టిజెపిఎస్‌లో వ్యాసరచన, పోస్టర్ పెయింటింగ్ పోటీలు

ప్రజాశక్తి-గుంటూరు

ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల 28వ తేదిన కళాశాల జాతీయ సేవాపథకం ఆధ్వర్యంలో ఆచార్య నాగార్జునా యూనివర్సిటీస్థాయి అంతర కళాశాలల పరిధిలో వ్యాసరచన, పోస్టర్ పెయింటింగ్ పోటీలు నిర్వహించడం జరుగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.వి.హెచ్.కామేశ్వరశాస్త్రి ఒక ప్రకటనలో తెలిపారు.'ది ఇంపార్టెన్స్ ఆఫ్ ప్రొటెక్టింగ్ నేచర్ ఫర్ ఫ్యూచర్ జెనరేషన్స్' అనే అంశంపై వ్యాసరచన, ' ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్' అనే అంశంపై పోస్టర్ పెయింటింగ్ పోటీలు ఉంటాయన్నారు. ప్రతి కళాశాల నుండి ఒక ఈవెంట్‌కి ముగ్గురు విద్యార్థులు పాల్గొనవచ్చని, పోస్టర్ పెయింటింగ్‌కు చార్టులు కళాశాల వారే ఏర్పాటు చేస్తారన్నారు. పోటీల్లో గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ, తతీయ స్థానాలకు మెమోంటో, ప్రశంసా పత్రాలు ఇవ్వటం జరుగుతుందని, పాల్గొన్న అందరికీ ప్రశంసాపత్రాలు, ప్రోత్సాహక బహుమతులు ఇవ్వడం జరుగుతుందన్నారు. పోటీలలో పాల్గొనేవాళ్ళు 27వ తేది సాయంత్రం లోపు తమ పేర్లను డాక్టర్ జె.వి.సుధీర్‌కుమార్ (9849854221)ను సంప్రదించాలన్నారు.